www.peoplesnews.online

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 144 బుధవారం, ఫిబ్రవరి 18, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## విశాఖకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**అమరావతి ఫిబ్రవరి 17 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ పట్నానికి చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆమె విశాఖ నేవల్ ఎయిర్ స్టేషన్ దేగాకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్వాగతం పలికారు.విశాఖపట్నంలో జరగనున్న మిగతా2లో...

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

## ●ఏఐ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ



**ముంబై,ఫిబ్రవరి 17 :** భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో–2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని మిగతా2లో...



## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

**వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా**

**కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు**

**న్యూఢిల్లీ, 17 :**నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న మిగతా2లో...

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 –26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకా రులకు ఇష్టమైన సమాచార మిగతా2లో...

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్






**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** హైదరా బాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యా సంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబా ద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు.హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, మిగతా2లో...

## లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

● 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం ● చైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక ● తొర్రూరు చేజారడంతో ఎర్రబల్లి కన్నీరు



**మహబూబాబాద్,ఫిబ్రవరి 17 :** ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. చైర్మన్ ఎన్నిక పక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించు కోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, మిగతా2లో...



## జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

- పరీక్షకు హాజరైన 318 మంది విద్యార్థులు
- 100పర్సెంటైల్ పైగా సాధించిన 5గురు విద్యార్థులు
- 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన 28మంది విద్యార్థులు
- అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్


**హైదరాబాద్, 17 :** దేశవ్యాప్తంగా మొదటి విడతలో జరిగిన జెఈఈ మెయిన్ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల ఇంటర్ విద్యార్థులు 318 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో ఐదుగురు విద్యార్థులు 90 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. మిగతా2లో...

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్ధిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన లబ్ధిదారుల ఎంపిక
- ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష



**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్ధిదారుల ఎంపిక పక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మిగతా2లో...



5లో

## పొగ, ధూళితో ఉక్కిరి బిక్కిరి

**అసైన్డ్ భూముల్లో అక్రమ ఇటుక బట్టీలు కదలని ప్రభుత్వం యంత్రాంగం**

దుండిగల్ రెవెన్యూ పరిధి గాగిల్లాపూర్ లోని కోతినారు చెరువు ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టిల సమస్య తీవ్ర రూపం దాల్చుతోంది. ప్రభుత్వం పేదల జీవనోపాధి కోసం వ్యవసాయం చేసుకోవాలనే ఉద్దేశంతో ఇచ్చిన అసైన్డ్ భూముల ను కొందరు లాభాపేక్షతో వ్యాపార అవసరాలకు వినియోగిస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ ప్రాంతంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న బట్టి పనుల వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుండటమే కాకుండా, చెరువు పరిసరాల జీవవ్యవస్థ కూడా దెబ్బతింటోందని చుట్టూ పక్కల వారు చెబుతున్నారు. పొగ, ధూళి కారణంగా సమీప ప్రజలు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)

# రెవెన్యూ అధికారులు V/S కబ్జారాయుళ్లు.!

## బొల్లారం 242, 243 లో ప్రభుత్వ భూమి కబ్జా

## బోర్డు పెట్టినా.. నిలుపుకోలేని రెవెన్యూ అధికారులు




5లో

విలువైన ప్రభుత్వ భూములను అప్పనంగా ఆక్రమిస్తున్న కబ్జా రాయుళ్లపై రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని జిన్నారం మండలం బొల్లారం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొల్లారం సర్వేనెంబర్ 242 , 243 లో సుమారు కోట్ల విలువ చేసే 35 గుంటలు ప్రభుత్వం స్థలం కొందరు కబ్జారాయుళ్ళ చేతిలోకి వెళ్లినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో ఈ స్థలంలో ప్రభుత్వ స్థలమని నిర్ధారించి బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ రాత్రికి రాత్రే కబ్జారాయుళ్లు బోర్డులను తొలగించి డంపింగ్ చేసి వారి ఆధీనంలోకి తీసుకున్నారు.

జిన్నారం : ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు.

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణి క్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యా ర్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడా కారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. క్రీడాకారు లకు ఎప్పటి కప్పుడు సమాచా రాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంట ర్ ద్వారా 24 గంటల సమాచా రాన్ని క్రీడాకారులకు అందుబా టులో ఉంచడం అభినందనీయమని అన్నారు.

# తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి' గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్య్రం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకు ంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళతెలంగాణలోపుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్దిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిధిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్దిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్దిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, - ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, - ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన, కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి)

మరో 28మంది విద్యార్థులు 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. బాలికల విభాగంలో ఏ. నిత్య (92.19) , సిహెచ్ గాయత్రి ( 91.50), ఎం. సహస్ర ( 87.69), పి. చరిత(86.20), ఎం. స్నేహ(85.09) పర్సంటైల్ సాధించారు. బాలుర విభాగంలో ఎం. నరేందర్(91.58), ఆర్ . కౌశిక్ (91.25), బి.మల్లేష్( 90.50), బి.హరీష్ (89.19), డి.రోహన్(88.05) పర్సంటైల్ సాధించారు. గతంలో రెండు సీఓఈ లలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తుండగా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పది సీఓఈ లను ఏర్పాటు చేయడమే కాకుండా లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇస్తున్నదని ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీ పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించారని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆకాంక్షించారు. అత్యుత్తమ ప్రతిభను చూపిన విద్యార్థినీ, విద్యార్థులను, బోధనా సిబ్బందిని మంత్రి , బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఈ. శ్రీధర్ , ఐఎఎస్, ఎంజెపి సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ అభినందించారు.

# విశాఖకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ( ఐఎఫ్ఆర్)లో పాల్గొనేందుకు ఆమె విశాఖకు చేరుకున్నారు. రేపు జరుగనున్న కార్యక్రమంలో ఏపీ సీఎం నాయుడుతో పాటు రాష్ట్ర గవర్నర్, డిప్యూటీ సీఎం, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ తదితరులు హాజరు కానున్నారు.

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

(మొదటి పేజీ తరువాయి)

స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది.ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.

# పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు.ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.

# లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్‌అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్‌అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 'జై తెలంగాణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.


# 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

- కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు
- కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మల్లంపల్లి మాజీ సర్పంచ్ గోల్కొండ రవి.





Phone: 040-24603718
Fax: 040-24602383
Mobile: 9849678644

TELANGANA PRADESH FISHERMEN CONGRESS
GANDHI BHAVAN, HYDERABAD - 500001.

METTU SAI KUMAR M.Com., LLB
CHAIRMAN

June 21, 2021

Dear Shri G. Ravi,

We are happy to inform you that you are hereby appointed as Secretary in Fishermen Congress of Telangana Pradesh Congress Committee with immediate effect.

We wish to request you to relentlessly work hard to strengthen the Congress party and strive to strengthen the leadership of Honorable Congress President Smt. Sonia Gandhi ji, Shri N. Prathapan ji, Chairman, AICC Fishermen Congress & Shri N. Uttam Kumar Reddy, President, TPCC.

With best wishes,

Yours sincerely
Mettu Sai Kumar

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 17( పీపుల్స్ న్యూస్):**మల్లంపల్లి మాజీ సర్పంచ్ గోల్కొండ రవి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలోని ఫిషర్మెన్ కాంగ్రెస్ సెక్రటరీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గతంలో దివంగత కాంగ్రెస్ నాయకుడు నల్లెల్ల కుమారస్వామి చొరవతో ఫిషర్మెన్ స్టేట్ సెక్రటరీ పదవి బాధ్యతలు చేపట్టినట్టు గా, సుదీర్ఘ కాలం సీతక్క అనుచరుడిగా పార్టీ కోసం పని చేసిన నేపథ్యమున్న సీనియర్ నాయకుడు గోల్కొండ రవి అనేక కారణాల రీత్యా తన పదవికి రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ ఎలిగేటి తిరుపతి



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17( పీపుల్స్ న్యూస్)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉపాధి హామీ పనులతో నిరుపేద ప్రజలకు జీవనోపాధి కలుగుతుందన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని..ఉపాధి పొందాలన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో మంచినీటి సౌకర్యం, వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.

## ములుగు జిల్లా మాజీ సర్పంచ్ బండారు హరినాథంని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17,(పీపుల్స్ న్యూస్):** మంగళవారం ములుగు పట్టణ కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు హరినాథం ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఉత్తర్వులు జారీ చేసి అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీని నష్టం చేసే ఎవరిని అయిన ఉపేక్షించేది లేదని, కాంగ్రెస్ పార్టీకి నియమ నిబంధనలు అనేవి ఉన్నాయని నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మన కుటుంబంలాంటిది అని కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తే మన కుటుంబాన్ని మనం దెబ్బ తీసినట్టే అని, పార్టీ లైన్ ఎవరు అతిక్రమించిన ఉపేక్షించేది లేదని పార్టీలో ఉంటూ పార్టీని మోసం చేసిన వారు ఎంత పెద్దవారైనా వారిని క్షమించేది లేదన్నారు."

## పొట్టకూటి కోసం తప్పని తిప్పలు

**భద్రత లేని ప్రయాణం అదుపు తప్పితే అంతే సంగతు ( లా) లు.**



**ఏటూరు నాగారం ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)** జిల్లా వ్యాప్తంగా అధిక మొత్తంలో పండించేట్టి వరి మొక్కజొన్న వాణిజ్య పంటలైన పత్తి మిర్చి సాగు చేసుకునే రైతులు తమ పంట దిగుబడి ( మిర్చి) ఏరడానికి కూలీలను ఒకే వాహనంలో 20 మంది కి పైగా తీసుకువెళ్లే క్రమంలో అదుపుతప్పి చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. కూలీలను తరలించే ప్రక్రియలో ఆ వాహన డ్రైవర్ అందుబాటులో లేకపోతే తప్పని పరిస్థితిలో మరొక ఆటో బొలెరో వంటి ట్రాక్టర్ డ్రైవర్ల తో వాహనాన్ని నడుపుటకు పురిగొల్పడం ద్వారా మితిమీరిన వేగంతో అదుపుతప్పి ప్రమాదానికి గురికావాల్సిన పరిస్థితి కనబడుతుంది. కొన్ని సందర్భాలలో కూలీలు మృతి చెందిన ఘటనలు తరచూ వినిపిస్తున్నాయి. పొట్టకూటి కోసం పాటుపడే అభాగ్యులు భద్రత లేని ప్రయాణం మూలంగా ప్రమాదాల బారిన పడుతున్నార నుటలో సందేహం లేదు తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని వాహనాలలో అధిక మొత్తంలో కూలీలను తరలించే వారికి , వాహన డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు"

## పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అందజేస్తున్న ఎస్ఐ బోరగాల అశోక్

**-సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతికి ప్రశంసల వెల్లువ**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17 ( పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన ఉల్వపాటి శ్రీను సుమారు రూ. 14 వేల రూపాయల విలువచేసే తన మొబైల్ ఫోన్ పోగొట్టుకొని..మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎస్ఐ బోరగాల అశోక్ మొబైల్ ఫోన్ ను కనుగొనాల్సిందిగా సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ కానిస్టేబుల్ ఏ జ్యోతిని ఆదేశించారు. దీంతో ఎస్ఐ బోరగాల అశోక్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ ఏ జ్యోతి సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయడంతో..సాంకేతిక సహకారంతో మొబైల్ ఫోన్ ను గుర్తించారు. గుర్తించిన మొబైల్ ఫోన్ ను మొగుళ్లపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ బాధితునికి స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. విజయవంతంగా మొబైల్ ఫోన్ ను కనుగొన్న కానిస్టేబుల్..సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతికి పలువురు ప్రశంసలు కురిపించారు. నిరంతరం 24 గంటల పాటు ప్రజాసేవకు అంకితమవుతున్న మొగుళ్ళపల్లి పోలీసుల సేవలకు ప్రజలు ఫిదా అవుతున్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన గౌడ సంఘం నేతలు..



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)** భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను మంగళవారం తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలుపొంది, ఇటీవలె చైర్మన్ గా బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాస్ లు ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం నేతలు వారికి శాలువాలు కప్పి, స్వీట్లు పంచి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ చైర్మన్ గా బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాస్ లు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. కష్టపడి పని చేసే వాళ్లకు పదవులు దక్కడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తూనే, గౌడ సంఘం సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. భూపాలపల్లిలో గౌడ సంఘం కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం తో పాటు, గౌడ కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి నర్సింగం గౌడ్, గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్, జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య గౌడ్, కంకటి రాజవీరు గౌడ్, తడుక సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, నాగపురి సమ్మయ్య గౌడ్, గైని ఎల్లగౌడ్, సదానందం గౌడ్, జగన్ గౌడ్, రమేష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గండి చిరంజీవి గౌడ్, కె.వి అశోక్ గౌడ్, చిర్రా అశోక్ గౌడ్, గట్టు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయి నిరాశలో ఉన్న వంగ సుమలత - రవి యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క





**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)**కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం ఎన్నికల్లో ఓడిపోయి బాధలో ఉన్న వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది...వంగ సుమలత రవి యాదవ్కు మంచి రాజకీయ భవిష్యత్తు అందిస్తాం...ఓటమి నిరాశలో కుంగిపోయిన కుటుంబాలను ఓదార్చి అండగా ఉంటామని హామీములుగు జిల్లా కేంద్రంలోని వంగ సుమలత - రవి యాదవ్ స్వగృహానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా దనసరి అనసూయ సీతక్క విచ్చేసి ఇటీవల ఎన్నికల్లో 7వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయి నిరాశలో ఉన్న వంగ సుమలత - రవి యాదవ్ ను పరామర్శించారు.ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ ప్రతి ఓటమి నీకు మళ్ళీ గెలుపును అందిస్తుంది అని, ఓటమి వచ్చిందని బాధపడకుండా ముందుకు సాగమని, తప్పకుండా విజయం వరిస్తుంది అని అన్నారు. అలాగే కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయానని చింతించొద్దు అని, అంతకంటే మంచి రాజకీయ భవిష్యత్తు వారికి అందిస్తానని హామీ ఇచ్చారు. కొందరి కుట్రల వల్ల గెలవాల్సిన వారు ఓడిపోవలసి వచ్చింది అని, మీకు అండగా నేను ఉంటానని హామీ ఇచ్చారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం అని, గెలుపు కంటే కూడా ఓటమే మీకు ఎదుటి వ్యక్తుల స్వభావాలను తెలియజేస్తుంది అని, బాధపడొద్దు మంచి రాజకీయ భవిష్యత్తును మీ కుటుంబానికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ - రియాజ్ మీర్జాతో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

**బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి**
**గ్రామపంచాయతీల నిర్వహణకు 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**







**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)** గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని,గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైన ములుగు,వెంకటాపూర్,మల్లంపల్లి,గోవిందరావుపేట 4 మండలాల సర్పంచ్ లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ తయారీ ,తడి చెత్త పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు.అనంతరం ములుగు, మల్లంపల్లి మండలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం పై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు.గ్రామాల లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులకు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని,గ్రామ అభివృద్ధి పై పాలక మండలి ఆధ్వర్యం లో గ్రామ సభలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం లో కార్మికుల సంఖ్య పెంచేలా చూడాలని అన్నారు.సుమారు 500 కోట్ల రూపాయల నిధులను గ్రామ పంచాయతీ లకు అందించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలి అనే అంశాల పై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్యవివాహాల నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరిక లో ఉన్న వారిని గుర్తించడం,మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం గూర్చి,అదేవిధంగా సర్పంచుల విధులు వారి బాధ్యతలపై ఐదు రోజులపాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా పంచాయతీ అధికారి, ఆత్మ కమిటీ చైర్మన్ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కల్లుగీత కార్మికుల సమస్యలపై ఇందిరాపార్క్ నిరాహార దీక్షలో ములుగు జిల్లా నాయకులు

**ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం**
**కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ బుర్ర శ్రీనివాస్ గౌడ్..**
**జిల్లా కమిటీ సభ్యులు తిర్రి సంపత్ గౌడ్.**
**రుద్ర బోయిన మల్లేష్ గౌడ్**







**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ( పీపుల్స్ న్యూస్)** కల్లుగీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈరోజు( మంగళవారం) రోజున ఇందిరా పార్కులో నిరాహార దీక్ష జరిగింది.ఈ నిరాహార దీక్ష కు ములుగు జిల్లా కమిటీ నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ తిర్రి సంపత్ గౌడ్ లు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల దాటినా కూడా ఇప్పటివరకు ఒక సమస్య కూడా పరిష్కారం చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కల్లుగీత కార్మిక సంక్షేమానికి వచ్చే బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించి వృత్తి సంక్షేమాని కృషి చేయాలని లేనిచో అసెంబ్లీని ముట్టడిస్తామని వారు అన్నారు ఏజెన్సీలో రద్దు చేసిన సొసైటీలను తక్షణమే చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పెంచని ఇవ్వాలని టు వీలర్ బైక్ లు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా తక్షణమే రిలీజ్ చేయాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ఇప్పటికైనా ముందుకు వచ్చి కల్లు గీత కార్మికుల సమస్యలపై సంఘం నాయకులతో చర్చించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు 105 మంది పాల్గొన్నారు.

బుధవారం,
ఫిబ్రవరి 18, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మంత్రి సీతక్క**

**మేడారం మనదేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క**







**(మేడారం )ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వన దేవతలను మంత్రి ధనసరి అనసూయ సీతక్క నేడు మంగళవారం రోజున దర్శించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ... మేడారంలో పారిశుద్ధ్య పనులు కొనసాగించాలని, మేడారం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని డీపీఓ ను ఆదేశించారు. నిరంతరం దోమల, ఈగల నివారణ చర్యలు చేపడుతూ ఉండాలని సూచించారు.

## చిన్నకోడెపాక గ్రామంలో ఘనంగా తెలంగాణ తెచ్చిన మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు





**గోరికోతపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)** కల్వకుంట చంద్రశేఖర రావు 72వ పుట్టినరోజు వేడుకలు గ్రామ కమిటీ అధ్యక్షులు కునూరు సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరి కొత్తపల్లి మండలఅధ్యక్షులు ఎం డి హమీద్ గ్రామ పార్టీ నాయకులు ప్రకాష్ రెడ్డి గుండు సదానందం ప్రదీప్ చందర్ ప్రవీణ్ అనిల్ సురేష్ రాజు కుమారస్వామి చక్రపాణి సందీప్ భానుతేజ పాల్గొనడం జరిగింది

## పదవులు ముఖ్యం కాదు..

**పదవి లేకున్నా ప్రజా సేవలోనే ఉంటా...**
**ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా..**
**నీలం మధు ముదిరాజ్..**







**పటాన్ చెరు, ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్ )**రాజకీయాల్లో పదవులు ముఖ్యం కాదని అధికారం ఉన్న లేకపోయినా ప్రజాసేవలో నిమగ్నమవుతామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. మంగళవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ని చిట్కుల్ లో పలు వార్డు లలో స్థానిక కౌన్సెలర్ నీలం కవిత, సంతోష దస్తగిరి, జ్యోతి గోపాల్ లతో కలిసి పర్యటించి ఎన్నికల సందర్భంగా గుర్తించిన సమస్యలను తీర్చే విషయంలో భాగంగా విద్యుత్ స్థంబాల సమస్య, బోర్ వాటర్ సమస్య, వీధి దీపాల సమస్య ను అక్కడిక్కడే పరిష్కరించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని ప్రజలు ఓటేసి ఆశీర్వదించినా కొందరు కుట్రలు చేసి కాంగ్రెస్ పార్టీ కి మున్సిపల్ లో అధికారం దక్కకుండా చేశారని ఆరోపించారు. అయిన ఈ కుట్రలకు బెదిరేది లేదని ఎవరెన్ని కుట్రలు చేసినా ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ప్రజా సేవకు పదవులే అక్కర్లేదని తనను నమ్ముకున్న వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మన ప్రాంతానికి ప్రత్యేక నిధులు తీసుకుని వచ్చి ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, మురళి, విఠల్, శ్రీను, విష్ణు, అంజి రెడ్డి,స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు..

# వెంకటాపూర్ మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన ఘనంగా వేడుకలు







**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)**తెలంగాణ తెచ్చిన మహానేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు వెంకటాపూర్ మండలం తాళ్ళపాడు సెంటర్‌లో మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు శ్రమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత, భారత రాష్ట్ర సమితి స్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ చూపిన దీక్ష, పట్టుదల, త్యాగాలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోతాయని అన్నారు. ఒకే లక్ష్యంతో కోట్లాది ప్రజలను ఏకం చేసి, పార్లమెంట్‌లో తెలంగాణ సాధనకు కట్టుబడి నిలిచిన నేతగా ఆయనను కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో అనేక పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కాళేశ్వరం ప్రాజెక్ట్ వంటి పథకాల ద్వారా గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారతకు బాటలు వేశారని తెలిపారు.
తాళ్ళపాడు సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, యువజనులు, అభిమానులు పాల్గొని కెసిఆర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచి, తెలంగాణ నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండి, మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఈ సందర్భంగా అందరూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గై అశోక్ పాలంపేట సర్పంచ్ చల్లగొండ రాజు, కాసర్ల కుమార్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య చిక్కుల కళ్యాణ్ గోపి నాయకులు నూనె రమేష్ రాజేందర్ తోట సంపత్ అలీ మియా ప్రసాద్ రెడ్డి బోయిన్ సదయ్య రవి మాజీ సర్పంచులు ఉపసర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు
జై తెలంగాణ -- జై కెసిఆర్

# మైనార్టీల అభ్యున్నతికి పెద్ద పీట

**రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్**





**పటాన్ చెరు, ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్) :** మైనార్టీల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తానని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకుడు షకీల్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు కఠినంగా ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాను ప్రార్థిస్తూ నిర్వహించే పవిత్ర మాసం రంజాన్ మాసం అన్నారు. నియోజకవర్గంలోని మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో నూతన మసీదులు, ఈద్గాలు, ఆశిర్ఖానాలు నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన అమ్రిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన రంజాన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు లియాకత్ అలీ, యూనుస్, అక్రమ్, షాబొద్దీన్, మునీర్, అతీక్, పృథ్వి, ఖాదర్, ఉమర్, అమేర్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు







**అడ్డగుట్ట, ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బి అర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా తుకారాం గెట్ చౌరస్తాలో అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాన్ని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం శాంతి నగర్ వాటర్ ట్యాంక్ వద్ద,ఇందిరా నగర్ కాలనీలో టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి,పండ్లను,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కేసీఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ నాయకత్వం అమూల్యమైందని, రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన దూర దృష్టి ప్రశంసనీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో ఆయన నిరంతరం కృషి చేశారని, ఆయన ఆరోగ్యంగా,దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో ముందుండా లని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటస్ఫూర్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. రైతుల, మహిళల, యువత, వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరులో భారీగా గంజాయి స్వాధీనం

**ఇద్దరు వ్యక్తులు అరెస్టు.**



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్) :** అక్రమంగా గంజాయిని నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ సిబ్బంది సంయుక్తంగా అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బస్వ జగన్నాథం (37), పల్లపు లక్ష్మీనారాయణ (52) అనే వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు. ఒడిశాకు చెందిన రాజు అనే వ్యక్తి నుంచి సుమారు 101.7 కిలోల గంజాయిని తెప్పించి, తెల్లాపూర్ పరిధిలోని శిల్పా వెంచర్ సమీపంలో కార్మికుల క్యాంపుల వద్ద విక్రయించేందుకు నిల్వ చేశారని పేర్కొన్నారు. ఖచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు మెరుపు దాడి నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25.72 లక్షల విలువైన గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రధాన నిందితుడు రాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీసీపీ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కొల్లూరు సీఐ గణేష్ పటేల్, ఎస్ఓటీ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. గంజాయి లేదా మాదకద్రవ్యాల సరఫరాపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా సైబరాబాద్ ఎన్‌డీపీఎస్ సెల్ వాట్సాప్ నంబర్ 9490617444కు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# గండి మైసమ్మ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు.

### రక్తదాన శిబిరంలో పాల్గొన్న కార్యకర్తలు.



**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్ )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రాంతం గండి మైసమ్మ లోని బి ఆర్ ఎస్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని అత్యంత ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని ప్రముఖ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. జన్మదిన కార్యక్రమాల భాగంగా పార్టీ నేతలు కార్యకర్తలతో ఒక రక్తదాన శిబిరంను కూడా ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం ద్వారా ప్రాణదానం సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి ఆర్ యస్ నాయకుడు కస్తూరి బాలరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే ఏకైక వ్యక్తి కెసిఆర్ మాత్రమే అదేవిధంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి లక్ష్మణ్ రక్తదానం చేశారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు రంజాన్ తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ గౌతమ బుద్ధుని ఆశయ సాధనకు కృషి చేయాలి

### ప్రముఖ బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (పిపుల్స్ న్యూస్) :** ప్రతి ఒక్కరూ గౌతమ బుద్ధుని ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రముఖ బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్ అన్నారు. బుద్ధ దమ్మయాత్ర మూడవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కర్ణాటక నుండి హైదరాబాద్ బుద్ధ భవన్ వరకు 80 మంది బుద్ధిష్టులు,బుద్ధ బిక్షులు 450 కిలోమీటర్ల పాదయాత్రను తొమ్మిది నెంబర్ జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. 450 కిలోమీటర్లు ఈ పాదయాత్ర లో భాగంగా బుద్ధిష్టులు హైదర్ నగర్ గ్రామానికి చేరుకోవడంతో హైదర్ నగర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారికి ఘనంగా పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుద్ధిష్టులు ప్రముఖ బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధిష్టులు, గగన్ మాలిక్ లు మాట్లాడుతూ బౌద్ధమతంలో నైతిక జీవనానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన ఐదు ప్రాథమిక సూత్రాలు హింస, దొంగతనం,అబద్ధాలు,కామ వికారం, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ శాంతియుత సమానత్వంతో కూడిన జీవనం సాగించాలని ప్రముఖ బాలీవుడ్ నటుడు బుద్ధిష్ట్ గగన్ మాలిక్ తెలిపారు. బుద్ధుని యొక్క సూక్తులను బుద్ధుని యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ డాక్టర్.అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టిడిపి, సాద మహేష్, గౌరవ సభ్యులు ఐడిపిఎల్ నరసింహ, సాద బాలయ్య,సాద కృష్ణ,సాద రమేష్,సాద చిన్న మహేష్, సాద దానయ్య,సాద రాజు, సాద విజయ్, సాద ఆంజనేయులు, సాద వెంకటేష్,యేసు తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిని టెంపుల్ సిటీగా మారుద్దాం

**తాడిపత్రి(అనంతపురం):** తాడిపత్రి నియోజకవర్గాన్ని టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా మారుద్దామని మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బుగ్గరామలింగేశ్వరస్వామి, చింతల వెంకటరమణస్వామి, ఆలూరుకోన రంగనాథస్వామి, అశ్వత్థనారాయణ స్వామి, చక్రభీమలింగేశ్వరసామి ఆలయాలు ఇక్కడ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలు అని తెలిపారు. ఆయా ఆలయాలకు సంబంధించి తిరునాళ్లు కూడా బాగగా జరుగుతున్నాయన్నారు.ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పన కోసం ఎమ్మెల్యే అశ్మిత్‌రెడ్డి చాల కష్టపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే దేవదాయ శాఖ అధికారులు, టీటీడీ అధికారులతో కూడా చర్చించినట్లు వెల్లడించారు. దాదాపు రూ. 8కోట్లు కావాలని ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆలయాల వద్ద గదుల నిర్మాణానికి దాతలు చాల మంది ముందుకు వస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో ఆలయాలను అభివృద్ధి చేస్తామన్నారు.

# ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఇంట్లో చోరీ భారీగా నగలు, నగదు అపహరణ

**గుంటూరు, ఫిబ్రవరి 17:** పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఇంట్లో చోరీ జరిగింది. గుంటూరు జిల్లా చింతలపూడిలోని నివాసంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు చొరబడి చోరీకి పాల్పడ్డారు. దాదాపు 50 తులాల బంగారం, 10 కిలోల వెండి నగలు, రూ. లక్ష నగదును దుండగులు అపహరించారు. ఈ ఘటనపై చింతలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఘటనా స్థలిలో ఆధారాల సేకరించడంతో పాటు, సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. చింతలపూడిలోని నివాసంలో ఎమ్మెల్యే తల్లి ఉంటున్నారు. కాగా.. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఇంట్లో చోరీ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

# మార్చి 16నుంచి పట్టాలెక్కనున్న తిరుపతి-పూరి సరికొత్త ఎక్స్‌ప్రెస్ రైళ్లు

**తిరుపతి:** వచ్చేనెల 16నుంచి తిరుపతి-పూరి ఎక్స్‌ప్రెస్ రైళ్లు సరికొత్తగా (ఎరుపు రంగు) పట్టాలెక్కనున్నాయి. తమిళనాడు పెరంబ దూర్‌లో తయారైన ఓ రైలు సోమవారం సాయంత్రం తిరుపతి నుంచి రేణిగుంట మీదుగా నూతన కాంతులతో కళకళలా డుతున్న గ్రీన్ ఇంజన్, ఎరుపురంగులో ఉన్న 20 బోగీల తో దూసుకెళ్లింది. అందులో పైలట్లు, వెనుక సిగ్నల్‌మెన్ తప్ప ప్రయాణికు లెవ్వరులేరు. ఖాళీగా దూసుకెళ్తుండడం చూపురులను ఆకట్టుకుంది.ప్రయోగాత్మకంగా కొన్ని కిలోమీటర్లు నడపడంతో పాటు ఎక్కడి నుంచి ప్రవేశపెట్టాలో ఆ ప్రాంతానికి ముందుగానే చేర్చే క్రమంలో ఆ రైలు పరుగులు పెట్టిందని అధికారులు తెలిపారు. 17480 నెంబర్‌తో ప్రతినిత్యం ఉదయం 11.05గంటలకు తిరుపతి నుంచి పూరికి బయల్దేరుతుంది. అలాగే రాత్రి 17479 నెంబర్‌తో రాత్రి 8.05గంటలకు తిరుపతికి చేరుకొని ఆగుతుంది.

# పొగ, ధూళితో ఉక్కిరి బిక్కిరి

### అసైన్డ్ భూముల్లో అక్రమ ఇటుక బట్టీలు. కదలని ప్రభుత్వం యంత్రాంగం.



**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)** దుండిగల్ రెవెన్యూ పరిధి గాగిల్లాపూర్ లోని కోతినారు చెరువు ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టిల సమస్య తీవ్ర రూపం దాల్చుతోంది. ప్రభుత్వం పేదల జీవనోపాధి కోసం వ్యవసాయం చేసుకోవాలనే ఉద్దేశంతో ఇచ్చిన అసైన్డ్ భూముల ను కొందరు లాభాపేక్షతో వ్యాపార అవసరాలకు వినియోగిస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ ప్రాంతంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న బట్టి పనుల





వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుండటమే కాకుండా, చెరువు పరిసరాల జీవవ్యవస్థ కూడా దెబ్బతింటోందని చుట్టూ పక్కల వారు చెబుతున్నారు. పొగ, ధూళి కారణంగా సమీప ప్రజలు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఇటుక బట్టిల్లో బాల కార్మికులను పనిలో పెట్టడం. చదువుకోవాల్సిన చిన్నారులు ప్రమాదకర వాతావరణంలో కష్టపడి పనిచేస్తూ భవిష్యత్తును కోల్పోతున్న పరిస్థితి కనిపిస్తోంది. వారికి కనీస భద్రతా చర్యలు, ఆరోగ్య పరిరక్షణ సదుపాయాలు




లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

**పొగ ధూళితో ఉక్కిరిబిక్కిరి.**

దుండిగల్ పరిధిలోని కోతినారు చెరువు సమీప ప్రాంతాల్లో అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు స్థానిక ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. చెరువు పరిసరాల్లో సాగు భూములకు ,పర్యావరణానికి హాని కలిగించే విధంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న పొగ, ధూళి కారణంగా దుండిగల్, గాగిల్లాపూర్ ప్రాంతాలలో గాలి కాలుష్యం పెరుగుతోందని ప్రజలు చెబుతున్నారు. చెరువులోకి మట్టి, వ్యర్థాలు చేరడంతో నీటి నాణ్యత దెబ్బతింటోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు, భూముల వినియోగంపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు మాత్రం మౌనం వీడకపోవడం గమనార్హం. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.చెరువు రక్షణకు తక్షణ చర్యలు తీసుకుని అక్రమ ఇటుక బట్టీలను నిలిపివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఫిర్యాదు చేస్తే బుట్ట దాఖలేనా..!?**

స్థానిక ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. అక్రమ బట్టిలను తక్షణమే మూసివేసి, అసైన్డ్ భూములను తిరిగి వ్యవసాయానికి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బాల కార్మికత్వాన్ని నిర్మూలించి, చిన్నారులకు విద్యా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ, పర్యావరణ, కార్మిక శాఖల అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారా అనే ప్రశ్న స్థానికంగా చర్చనీయాంశమైంది. సమస్యపై త్వరితగతిన స్పందించి ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రెవెన్యూ అధికారులు V/S కబ్జారాయుళ్లు.!


### బొల్లారం 242, 243 లో ప్రభుత్వ భూమి కబ్జా. బోర్డు పెట్టినా.. నిలుపుకోలేని రెవెన్యూ అధికారులు.

**జిన్నారం : ఫిబ్రవరి 17 (పీపుల్స్ న్యూస్)** విలువైన ప్రభుత్వ భూములను అప్పనంగా ఆక్రమిస్తున్న కబ్జా రాయుళ్లపై రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని జిన్నారం










మండలం బొల్లారం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొల్లారం సర్వేనెంబర్ 242 , 243 లో సుమారు కోట్ల విలువ చేసే 35 గుంటలు ప్రభుత్వం స్థలం కొందరు కబ్జారాయుళ్ళ చేతిలోకి వెళ్లినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో ఈ స్థలంలో ప్రభుత్వ స్థలమని నిర్ధారించి బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ రాత్రికి రాత్రే కబ్జారాయుళ్లు బోర్డులను తొలగించి డంపింగ్ చేసి వారి ఆధీనంలోకి తీసుకున్నారు.



**కూల్చారు సరే... ఎందుకు బోర్డు పెట్టలే..?**

జిన్నారం మండలంలోని బొల్లారం ప్రాంతంలో సర్వేనెంబర్ 242, 243 గల ప్రభుత్వ స్థలంను కబ్జారాయుళ్లు ఆక్రమించి గదులను నిర్మించారు. కొందరు ఫిర్యాదు మేరకు గదులను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని కాపాడేం దుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధ్యతారాహిత్యమని ప్రజలు మండిపడుతున్నారు. కూల్చివేసిన ప్రభుత్వ స్థలం చుట్టూ కంచ వేసుకోవలసిన అధికారులు , కనీసం బోర్డు కూడా ఏర్పాటు చేయలేకపోవడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కబ్జారాయుళ్లతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కయ్యరన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇలాంటి ఆరోపణల నుండి అధికారులు బయటపడాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ స్థలం చుట్టూ కంచె వేసి స్థలాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.

**సర్వే నంబర్ 242, 243 ప్రభుత్వ స్థలం కాదా.?**

బొల్లారంలో ఉండే ఇక్కడ స్థలాన్ని కొందరు ప్రభుత్వ స్థలం కాదని దీనికి సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు తమ దగ్గరే ఉన్నాయంటూ.. ప్రచారం జరుగుతుంది. ఇదే ముసుగులోనే మరికొందరితో కలిసి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి 60 గజాలు ప్లాట్లుగా విభజించి ఇప్పటికే విక్రయించినట్లు ఆధారాలు ఉన్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన హైడ్రా ఈ ప్రాంతం పై దృష్టి పెట్టి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఇటీవల ఈ 35 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పార్కు కోసం కేటాయించినప్పటికీ కబ్జారాయుళ్లు మాత్రం రాత్రికి రాత్రి గదులను ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.

# ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

**అమరావతి:** రెండు దశాబ్దాలుగా ఉత్కంఠ రేపుతున్న ఓబులాపురం మైనింగ్ కంపెనీ () అక్రమ మైనింగ్ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారి వై. శ్రీలక్ష్మికి దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసు నుంచి తనను విముక్తి చేయాలని (డిశ్చార్జ్) ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం (ఫిబ్రవరి 17, 2026) కొట్టివేసింది. గతంలో ఆమె పిటిషన్‌ను తిరస్కరిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించిం ది.సీబీఐ కీలక ఆరోపణలుమైనింగ్ బారన్ గాలి జనార్దన్ రెడ్డికి చెందిన ఓఎంసీకి అక్రమంగా లీజులు కట్టబెట్టడంలో శ్రీలక్ష్మి కీలక పాత్ర పోషించారని సీబీఐ () తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గనులను సొంత పరిశ్రమ అవసరా లకు మాత్రమే కేటాయించాలి. కానీ, శ్రీలక్ష్మి తన అధికార పరిధిని మించి ప్రభుత్వ ఉత్తర్వుల నుండి 'క్యాప్టివ్' అనే పదాన్ని



తొలగించారని సీబీఐ వాదించింది.శ్రీలక్ష్మి పదవిలో ఉన్న కాలంలోనే ఆమె మరిది పేరుతో భారీగా అక్రమాస్తులు కూడబెట్టారని, ఇవన్నీ మైనింగ్ కేటాయింపులకు ప్రతిఫలంగా వచ్చినవేనని సీబీఐ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనివల్ల నిందితులు ఖనిజాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకుని ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల నష్టం చేకూర్చారని సీబీఐ స్పష్టం చేసింది.పొరపాటును సవరించిన సుప్రీంకోర్టుఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. గతంలో ఈ కేసును వేరే కేసుగా భావించి పొరపాటున స్టే ఇచ్చామని, ఇప్పుడు ఆ పొరపాటును సవరిస్తున్నామని న్యాయమూర్తి పేర్కొన్నారు. తాత్కాలికంగా లభించిన ఆ స్టేను నిందితులు ఇన్నాళ్లూ అనుభవించారని , కానీ ఇకపై విచారణను ఎదుర్కోవా ల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో శ్రీలక్ష్మిపై సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ ముమ్మరం కానుంది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు గాలి జనార్దన్ రెడ్డి సహా పలువురికి జైలు శిక్షలు ఖరారైన నేపథ్యంలో, ప్రస్తుతం ఏపీలో కీలక బాధ్యతల్లో ఉన్న శ్రీలక్ష్మికి ఈ తీర్పు ఒక పెద్ద గండంగా మారింది. ఆమె వెంటనే సీబీఐ కోర్టు ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంటుంది.

# గిగ్ వర్కర్లను కేంద్రం పట్టించుకోవడం లేదు

**న్యూ ఢిల్లీ:** గిగ్ వర్కర్ల (డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు)ను పట్టించు కోడవంలో కేంద్రం విఫలమైందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. గిగ్ వర్కర్ల ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. కేంద్రం, వివిధ రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలు వారికి జరుగుతున్న అన్యాయాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నాయని మండిపడ్డారు. గిగ్ వర్కర్ల కోసం బలమైన చట్టాలు లేవని, వారికి సామాజిక భద్రత లేదని, గిగ్ కంపెనీలకు ఎటువంటి జవాబుదారీతనం లేదని ఆయన దుయ్యబట్టారు. ఈ మేరకు రాహుల్ గాంధీ తన ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. అయితే ఆయన కొన్నిరోజుల క్రిత 'జన్ సంసద్' లో గిగ్ వర్కర్ల ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఆ వీడియోను తాగా పోస్టు చేశారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ వేదికగా కేంద్రం విమర్శలు గుప్పించారు.గిగ్ వర్కర్లకు స్థిరమైన ఆదాయం లేదని, వారికి కనీస వైద్య సౌకర్యాలు లేదా ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రత కల్పించడంలో కంపెనీలు విఫలమవుతున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ముఖంగా మహిళా గిగ్ వర్కర్లు మరింత దోపిడీకి గురవుతున్నారన్నారు. వారికి ఆర్థిక భద్రతతో పాటు కనీస గౌరవం, రక్షణ కూడా కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగంలో పనిచేసే వారిలో మెజారిటీ కార్మికులు దళిత, గిరిజన వర్గాలకు చెందినవారే అని, అందుకే ఈ వ్యవస్థలో కుల వివక్ష, అణచివేత వంటి రుగ్మతలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాహుల్ వివరించారు.'గిగ్ వర్కర్ల కోసం




నమూనా'కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణలో గిగ్ వర్కర్ల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందిస్తున్నట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ రాష్ట్రాల్లో అమలు చేసే చట్టాలను ఒక 'మోడల్ లీగల్ ఫ్రేమ్‌వర్క్'గా మలచి, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రతతో పాటు కనీస వేతనాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని జుయన స్పష్టం చేశారు."కొద్దిరోజుల క్రితం 'జన్ సంసద్' కార్యక్రమంలో గిగ్ వర్కర్ల ప్రతినిధి బృందంతో సమావేశమయ్యా. కార్మికులకు నిజమైన ప్రయోజనం చేకూరాలంటే ప్రభుత్వమే బాధ్యతాయుతమైన, బలమైన చర్యలు తీసుకోవడం అత్యవసరమని ఆ చర్చ ద్వారా స్పష్టమైంది. ప్రస్తుతం గిగ్ వర్కర్లకు స్థిరమైన ఆదాయం గానీ, సామాజిక భద్రత గానీ లేదు. కనీసం వైద్య సదుపాయాలు, ఇన్సూరెన్స్ వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా వారికి అందడం లేదు. దీనివల్ల వారి వ్యక్తిగత జీవితం అస్తవ్యస్థమవుతోంది. కనీస గౌరవం కూడా వారికి లభించడం లేదు. మహిళా గిగ్ వర్కర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి అండగా నిలవాల్సింది పోయి, వారు చేస్తున్న శ్రమకు దక్కాల్సిన గౌరవాన్ని కూడా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గిగ్ వర్కర్ల హక్కులను కాపాడేందుకు తమ పార్టీ ఒక 'నమూనా'ను రూపొందిస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు పని చేస్తున్నాయి. దీనిని భవిష్యత్తులో కాంగ్రెస్ దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు -- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీతెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫారమ్ వర్కర్స్ బిల్లు 2025' ముసాయిదాను ఇప్పటికే సిద్ధం చేసింది. దీనిపై ప్రస్తుతం భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుగుతున్నాయి. కర్ణాటకలో కూడా గిగ్ వర్కర్లకు ఉచిత బీమా కల్పించే పథకాన్ని ఇప్పటికే ప్రారంభించారు. ఈ రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను కలిపి ఒక జాతీయ స్థాయి పాలసీని కాంగ్రెస్ రూపొందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా, క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు అందిస్తున్న '10 నిమిషాల డెలివరీ' సేవలను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) స్వాగతించింది. డెలివరీ సిబ్బంది ప్రాణాలకు, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం సరైన సమయంలో తీసుకున్నదని సీఏఐటీ పేర్కొంది.

# మొహాలీ స్కూళ్లు, ఫోర్టిస్ ఆస్పత్రికి బాంబు బెదిరింపులు

**చండీఘడ్:** పంజాబ్‌లోని మొహాలీలో ఉన్న కొన్ని స్కూళ్లు, ఆస్పత్రులకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఫోర్టిస్ ఆస్పత్రికి కూడా బెదిరింపు వచ్చినట్లు తెలిసింది. దీంతో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ఫోర్టిస్ ఆస్పత్రిలో ప్రస్తుతం అత్యవసర విభాగం మాత్రమే పనిచేస్తున్న ట్లు అధికారులు చెప్పారు. నగరంలోని అన్ని స్కూళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఫోర్టిస్ ఆస్పత్రిలో సీఎం భగవంత్ మాన్ సోమవారం చికిత్స కోసం చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ భద్రతను పెంచారు. హెల్త్ ఫెసిలిటీ నుంచి డిశ్చార్జ్ అయిన కొన్ని గంటల్లోనే మళ్లీ ఆయన ఆస్పత్రిలో చేరారు.బుధవారం మొహాలీలోని 16 స్కూళ్లకు



బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో స్కూళ్ల నుంచి విద్యార్థుల్ని తరలించారు. అయితే ఎటువంటి అనుమానాస్పద పేలుడు పదార్థాలు లభించలేదు. ఇటీవల చండీఘడ్, అమృత్‌సర్, జలంధర్, పాటియాలా, హర్యానా స్కూళ్లకు కూడా బెదిరింపులు వచ్చాయి. అవన్నీ నకిలీ బెదిరింపులు అని నిర్ధారించారు. ఖలిస్తాన్ నేషనల్ ఆర్మీ పేరుతో బాంబు బెదిరింపులు వచ్చాయి.

# కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యం పార్టీకి గుర్తును కేటాయించిన ఈసీ

**ఢిల్లీ :** లోకనాయకుడు కమల్ హాసన్ నేతృత్వంలోని 'మక్కల్ నీది మ య్యం' (ఎంఎన్ఎం) పార్టీకి భారత ఎన్నికల సంఘం తీపి కబురు అందించింది. ఆ పార్టీ గతంలో పోటీ చేసిన 'టార్చ్ లైట్' గుర్తును తిరిగి కేటాయిస్తూ మంగళవారం అధికారిక నోటిఫికేషన్ విడ దల చేసింది. ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్య ంలో.. పార్టీ కోరుకున్న గుర్తు దక్కడం ఎంఎన్ఎం శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.పుదుచ్చేరి బరిలో టార్చ్ లైట్ మార్క్‌ము ఖ్యంగా పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం అభ్యర్థులు అన్ని నియోజక వర్గాల్లో ఇదే గుర్తుతో బరిలోకి దిగనున్నారు. గుర్తింపు పొందని రాజకీయ పార్టీలు తమకు కావలసిన గుర్తుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ ఇటీవల సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఎంఎన్ఎం ప్రతినిధులు ఢిల్లీలోని ప్రధాన ఎన్నికల కమిషన్ కార్యాలయాన్ని సందర్శించి.. తమ ప్రాధాన్యత క్రమంలో పది గుర్తుల జాబితాను సమర్పించారు. అందులో మొదటి



ప్రాధాన్యతగా ఉన్న 'టార్చ్ లైట్' గుర్తునే కమిషన్ ఖరారు చేసింది.తమిళనాడులోనూ ఇదే గుర్తుతో పోటీ!పుదుచ్చేరితో పాటు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మక్కల్ నీది మయ్యం ఇదే గుర్తుపై పోటీ చేయనుంది. 2018లో అవినీతి రహిత పాలనే ధ్యేయంగా కమల్ హాసన్ ఈ పార్టీని స్థాపించారు. గతంలో జరిగిన లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లోనూ టార్చ్ లైట్ గుర్తుపైనే పార్టీ అభ్యర్థులు పోటీ చేసి, గణనీయమైన ఓట్లు సాధించారు. మధ్యలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల గుర్తు మారుతుందేమో అన్న ఆందోళన ఉన్నప్పటికీ.. ఇప్పుడు అదే గుర్తు ఖరారు కావడంతో పార్టీ గుర్తును ప్రచారం చేయడం సులభతరం కానుంది.ఎన్నికల బరిలో కమల్ వ్యూహంప్రస్తుతం తమిళనాడు, పుదుచ్చేరి రాజకీయాల్లో కూటమి సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో తన సొంత గుర్తుతో బరిలోకి దిగడం ద్వారా పార్టీ ప్రత్యేకతను చాటుకోవాలని కమల్ హాసన్ భావిస్తున్నారు. ఈ గుర్తు కేటాయింపుతో ఎంఎన్ఎం అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేయనున్నారు. అవినీతిపై వెలుగులు నింపే సాధనంగా 'టార్చ్ లైట్'ను బలంగా తీసుకువెళ్లాలని కమల్ పిలుపునిచ్చారు.

# ఏఐ సమ్మిట్‌లో గందరగోళం.. క్షమాపణలు చెప్పిన కేంద్ర ఐటీ మంత్రి

**ఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ ఐటీ సదస్సు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సదస్సు సోమవారం ప్రారంభమైంది. అయితే, ఈ సదస్సులో సోమవారం చాలా గందరగోళం తలెత్తింది. దీంతో అతిథులు చాలా ఇబ్బందిపడ్డారు. ఈ అంశంపై కేంద్ర ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. అతిథులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణ చెప్పారు. సదస్సు నిర్వహణ విషయంలో తమ ప్రభుత్వం




సానుకూల, విశాల దృక్పథంతో ఉందన్నారు. ఎవరు, ఎలాంటి సలహాలు ఇచ్చినా స్వీకరిస్తామన్నారు."ఇది ప్రపంచంలోనే తొలి, అతిపెద్ద ఏఐ సదస్సు. దీనికి వస్తున్న స్పందన అద్భుతం. ఇప్పుడు నిర్వహణ చాలా బాగుంది. నిన్న జరిగిన గందరగోళానికి క్షమాపణలు. ఇంకా ఎవరైనా, ఏదైనా సమస్య ఎదుర్కొంటే నిరభ్యంతరంగా చెప్పొచ్చు. మీరు సదస్సును మరింత ఎక్కువ ఆస్వాదించేలా చర్యలు తీసుకుంటున్నాం. నిన్నటి నుంచి వార్ రూమ్ కూడా ఏర్పాటు చేశాం. రాత్రి పగలు కష్టపడుతున్నాం" అని అశ్విని వైష్ణవ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'ను ఈ నెల 16 నుంచి 20 వరకు నిర్వహిస్తోంది. పలు అంతర్జాతీయ ఏఐ, టెక్ కంపెనీలకు చెందిన సీఈవోలు, ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటున్నారు. దేశ, విదేశాలకు చెందిన అతిథులు భారీ సంఖ్యలో వస్తున్నారు. స్టార్టప్ కంపెనీల సీఈవోలు, ఔత్సాహికులు పాల్గొంటున్నారు. ఈ స్థాయిలో ఏఐ సదస్సు నిర్వహించడం ప్రపంచంలోనే ఇదే తొలిసారి. దీంతో ఈ సదస్సు సాధించే ఫలితాలపై ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అయితే, సదస్సు నిర్వహణలో అనేక లోపాలు బయటపడ్డాయి. చాలా మంది అతిథులు ఈ అంశంలో నిర్వాహకులపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు.తమకు సరైన గైడెన్స్ ఇచ్చే వారే కరువయ్యారన్నారు. సెక్యూరిటీ చెకప్‌లు కూడా అతిగా చేస్తున్నారు. దీంతో చాలా సేపు క్యూలో వేచి ఉండాల్సి వస్తోంది. అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. చాలా మంది డెలిగేట్స్ సమయానికి ఈవెంట్‌కు చేరుకోలేకపోయారు. సెక్యూరిటీ పేరుతో కొన్ని చోట్లు ముందుగా ఏర్పాటు చేసిన స్టాళ్లను కూడా తీసేశారు. కొన్ని చోట్ల చోరీలు కూడా జరిగాయి. ఇలాంటి అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొన్నట్లు అతిథులు చెబుతున్నారు. ఈ విషయంలో నిర్వాహకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంతోవ్యయ ప్రయాసలకోర్చి వస్తే సరైన సౌకర్యాలు లేవని మండిపడుతున్నారు. ఈ సదస్సుకు తొలి రోజు 70,000 మంది అతిథులు హాజరైనట్లు అంచనా.

# ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు బిల్‌గేట్స్ రాక ఖరారు- స్వయంగా వెల్లడించిన ఆయన అధికార ప్రతినిధి

**న్యూ ఢిల్లీ:**ఎప్‌స్టీన్ ఫైల్స్ వివాదంలో ఇరుకున్న మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ భారత్‌లో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిటకు రారనే ఊహాగానాలకు తెరపడింది. బిల్ గేట్స్ ఈ సమ్మిట్‌కు హాజరవుతారని, ముందుగా నిర్ణయించిన షెడ్యూల్? ప్రకా రం తన ప్రసంగాన్ని ఇస్తారని, ఆయన ప్రతినిధి మంగళవారం స్పష్టం చేశారు.ఇంతకు ముందు ఈ భారీ ఈవెంట్?కు సంబంధించిన 'గ్లోబల్ విజనరీస్?' జాబితాలో బిల్? గేట్స్ పేరు లేకపోవడం, ఆయన ఈ సమ్మిట్?కు రారనే వార్తలు వచ్చాయి. అంతేకాదు ఎప్?స్టీన్ ఫైల్స్? వివాదం వేళ, అనివార్య కారణాల వల్ల గేట్స్ ఈ సమ్మిట్?లో భాగం కావడం లేదని ప్రభుత్వ వర్గాలు కూడా వెల్లడించాయి. దిల్లీ వేదికగా ఫిబ్రవరి 19, 20 తేదీల్లో జరగనున్న కీలక సెషన్లలో బిల్‌గేట్స్ పాల్గొనరని తెలిపాయి. కానీ, తాజాగా ఆయన ప్రతినిధి ఇచ్చిన వివరణతో ఈ ఊహాగానాలు పూర్తిగా తెరపడింది.ఫిబ్రవరి 16వ తేదీనే 'ఇండియా - ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026' మొదలైంది. సదస్సు అధికారిక వెబ్‌సైట్‌లో కీలకోపన్యాసం ఇవ్వనున్న వక్తల జాబితాలో తొలుత బిల్‌గేట్స్ పేరును ప్రదర్శించారు. తాజాగా మంగళవారం (ఫిబ్రవరి 17) ఉదయం నుంచి ఏఐ సదస్సు వెబ్‌సైట్‌లో బిల్‌గేట్స్ పేరు కనిపించలేదు. దీనితో ఆయన రాకపై



పలు ఊహాగానాలు వెలువడ్డాయి.ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బిల్‌గేట్స్ పేరు : నెటిజన్లు ఫైర్ఇటీవలే (ఫిబ్రవరి 16న) భారత పర్యటన అనంతరం నెటిజన్లు బిల్‌గేట్స్‌పై విమర్శలు గుప్పించారు. సంచలన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ స్కామ్‌తో ముడిపడిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బిల్‌గేట్స్ పేరు ఉండటంపై వారు ఫైర్ అయ్యారు. తన ప్రోడక్ట్స్‌కు ఇండియాను ఒక ల్యాబ్‌లా బిల్‌గేట్స్ వాడుకుంటున్నారని వ్యాఖ్యలు చేశారు. ఈ కారణం వల్లే భారత్‌లో జరుగుతున్న ఏఐ సదస్సుకు హాజరుకావొద్దని బిల్‌గేట్స్ నిర్ణయించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఏఐ సదస్సుకు హాజరయ్యే అంశానికి సంబంధించిన ప్రణాళికను బిల్‌గేట్స్ ఎందుకు మార్చుకున్నారనే అధికారిక కారణాలతో ఇప్పటివరకైతే ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు.బిల్‌గేట్స్‌కు డ్రగ్స్ ఇచ్చానన్న ఎప్‌స్టీన్(ప్రపంచ ప్రఖ్యాత గేట్స్ ఫౌండేషన్‌కు అధిపతిగా బిల్‌గేట్స్ వ్యవహరిస్తున్నారు. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుల్లో ఆయన ఒకరు. అమెరికాలో సంచలనం రేపిన సెక్స్ స్కాం సూత్రధారి జెఫ్రీ ఎప్‌స్టీన్ 2019లో జైలులో అనుమానాస్పద స్థితిలో చనిపోయాడు. జెఫ్రీ నుంచి అమెరికా జాతీయ దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ సేకరించిన ఆధారాలను విడతల వారీగా అమెరికా న్యాయశాఖ విడుదల చేస్తోంది. ఇటీవలే మరిన్ని కీలక డాక్యుమెంట్లను విడుదల చేశారు. గతంలో విడుదల చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లోనూ బిల్‌గేట్స్ పేరు, ఫొటోలు ఉన్నట్లు వెల్లడైంది. జెఫ్రీ ఎప్‌స్టీన్‌ను బిల్‌గేట్స్ పలుమార్లు కలిశారనే ప్రస్తావన ఆ ఆధారాల్లో ఉంది. రష్యన్ బాలికలతో సెక్స్ అనంతరం శారీరక బలహీనతలు తలెత్తకుండా బిల్‌గేట్స్‌కు డ్రగ్స్‌ను ఇచ్చానని ఒక డాక్యుమెంట్‌లో జెఫ్రీ ఎప్‌స్టీన్ రాసిపెట్టాడు. అయితే ఈ అన్ని ఆరోపణలను గేట్స్ బలంగా ఖండించారు.అవన్నీ అబద్ధాలు : ఆరోపణలను ఖండించిన బిల్‌గేట్స్‌తనపై వచ్చిన ఆరోపణలన్నీ అసంబద్ధమైనవని, అవాస్తవమైనవని ఇటీవలే ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ స్పష్టం చేశారు.

## పెరిగిన భరత్ పవర్ వీసా లేకుండా 56 దేశాలు తిరగొచ్చు

**న్యూ ఢిల్లీ:** అంతర్జాతీయ ప్రయాణాలు చేసే భారతీయులకు ఒక గుడ్ న్యూస్. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాను వెల్లడించే హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2026 నివేదిక విడుదలైంది. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో భారత పాస్‌పోర్ట్ తన సత్తా చాటుతూ గత ఏడాది కంటే 10 స్థానాలు ఎగబాకి 75వ స్థానానికి చేరుకుంది. ఫిబ్రవరి 2026 లెక్కల ప్రకారం, భారతీయ పర్యాటకులు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 56 దేశాలకు ఎటువంటి ముందస్తు వీసా




లేకుండానే ప్రయాణించవచ్చు.వీసా అవసరం లేని 56 దేశాల జాబితాభారత పాస్‌పోర్ట్ ఉన్నవారు ఆసియా, ఆఫ్రికా, కరేబియన్ ఇంకా ఓషియానియాలోని పలు దేశాలకు వీసా రహిత ప్రవేశం, వీసా-ఆన్-అరైవల్ లేదా ఇ-వీసా సౌకర్యంతో వెళ్లవచ్చు. ఆ దేశాల వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.1. వీసా రహిత ప్రవేశం ఈ దేశాలకు వెళ్ళడానికి ఎటువంటి వీసా దరఖాస్తు అవసరం లేదు, కేవలం పాస్‌పోర్ట్ ఉంటే సరిపోతుంది:ఆసియా: భూటాన్, కజకిస్తాన్, మకావో, మలేషియా, నేపాల్.ఆఫ్రికా: అంగోలా, మారిషస్, రువాండా, సెనెగల్.కరేబియన్: బార్బడోస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, డొమినికా, గ్రెనడా, హైతీ, జమైకా, మోంట్సెరాట్, సెయింట్ విన్సెంట్ మరియు గ్రెనడిన్స్, ట్రినిడాడ్ మరియు టొబాగో.ఓషియానియా: కుక్ దీవులు, ఫిజి, కిరిబాటి, మైక్రోనేషియా, నియు, వనువాటు.2. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ హెన్లీ ఇండెక్స్ ప్రకారం, సింగపూర్ 192 దేశాలకు వీసా రహిత ప్రవేశం కల్పిస్తూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌గా తన అగ్రస్థానాన్ని నిలుపుకుంది.రెండవ స్థానం: జపాన్, దక్షిణ కొరియా (187 దేశాలు).మూడవ స్థానం: స్వీడన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (186 దేశాలు). అగ్రరాజ్యాలు: యునైటెడ్ కింగ్‌డమ్ 7వ స్థానంలో, అమెరికా 10వ స్థానంలో నిలిచాయి.భారత ప్రభుత్వం చేపడుతున్న దౌత్యపరమైన కృషి వల్ల అంతర్జాతీయంగా భారత పాస్‌పోర్ట్ విలువ పెరుగుతోంది. ఇది పర్యాటకులకు మాత్రమే కాకుండా, విదేశాల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు మరియు వ్యాపారవేత్తలకు కూడా ఎంతో మేలు చేయనుంది.

# రాహుల్ గాంధీ వల్లే నాకు సీఎం పదవి రాలేదు

**అసోం** :కాంగ్రెస్‌పై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 2014లో తాను ముఖ్యమంత్రి కాకపోవడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీనే కారణమని ఆరోపించారు. ఆనాడు 58 మంది పార్టీ ఎమ్మెల్యేలు తనకు సపోర్ట్ చేశారని, ఆ సమయంలో అప్పటి కాంగ్రెస్? అధ్యక్షురాలు సోనియా సీఎంగా ప్రమాణ స్వీకారానికి తేదీని నిర్ణయించుకోవాలని చెప్పినట్లుగా హిమంత పేర్కొన్నారు. కానీ, రాహుల్ జోక్యంతో తనకు ఆనాడు ఆ పదవి రాలేదని ఆరోపించారు.ఈ సందర్భంగా మంగళవారం అసోం రాష్ట్ర శాసనసభలో జరిగిన మంత్రివర్గ సమావేశ అనంతరం హిమంత విలేకరులతో మాట్లాడారు. "2014 ఎన్నికల సమయంలో సోనియా గాంధీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు తేదీని నిర్ణయించమని నన్ను అడిగారు. అయితే, కామాఖ్య ఆలయంలో అంబూబాచి మేళా



తర్వాత ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పాను. కానీ, ఆ సమయంలో అమెరికాలో ఉన్న రాహుల్ గాంధీ పార్టీ నాయకులకు ఫోన్ కాల్స్ చేశారు. ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డాను. కానీ, తర్వాత నాకు ఓ ఆలోచన వచ్చింది. ఒకవేళ నేను కాంగ్రెస్‌లోనే ఉండి ఉంటే నాకు ఏదైతే లభించేదో, అంతకంటే ఎక్కువే ఆ దేవుడు నాకు ఇచ్చాడు. బీజేపీలో చేరి ముఖ్యమంత్రి అయ్యాను. సనాతన ధర్మానికి సేవ చేసే అవకా శాన్నీ పొందాను. ఒకవేళ నేను కాంగ్రెస్‌లో ఉండి ఉంటే అది సాధ్యం అయ్యేది కాదు. కాబట్టి జీవితంలో ఏమి జరిగినా అది మన మంచికేనని నేను తాను ఎప్పుడైనా ఒక పుస్తకం రాస్తే ఈ పరిణామాల గురించి వివరిస్తానని ఆయన తెలిపారు.అసోం కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు!ఇదిలా ఉండగా, 2011 అసెంబ్లీ ఎన్నికల తర్వాత అసోం కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు తలెత్తాయి. అప్పటివరకు రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న తరుణ్ గొగొయికి మరోసారి కాంగ్రెస్ ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అప్పటివరకు, ఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించిన హిమంత బిశ్వ శర్మకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వకపోవడంతో ఆయన అసంతృప్తి చెందారు.


# బంగ్లాదేశ్ ఎన్నికల్లో తారిక్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్పీ ఘన విజయం సాధించడంతో కొత్త

**బంగ్లాదేశ్ :**ప్రభుత్వం కొలువుదీరబోతుంది. దీంతో ఇప్పటి వరకూ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ఉన్న మహమ్మద్ యూనస్ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జాతినుద్దేశించి చివరి ప్రసంగం చేశారు. అయితే, ఇప్పుడు కూడా యూనస్ భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కారు. ఈశాన్య రాష్ట్రాలైన సెవెన్ సిస్టర్స్ గురించి అతడు ప్రస్తావించి కవ్వింపులకు దిగాడు. జులై 2024 ఉద్యమంతో షేక్ హసీనా పదవికి రాజీనామా చేసిన తర్వాత .. మహమ్మద్ యూనస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. కానీ, ఈ ఏడాదిన్నరలో మైనారిటీలపై దాడులు సహా శాంతిభద్రతల సవాళ్లను ఎదుర్కొవడంలో దారుణంగా విఫలమయ్యారు.'విశాల సముద్రతీరం కేవలం మాకు భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు. ఇది ప్రపంచ ఆర్థికవ్యవస్థతో అనుసంధానానికి బంగ్లాదేశ్‌కు ఉన్న మార్గం.. భూటాన్, నేపాల్, సెవెన్ సిస్టర్స్‌తో కలిసి ఈ ప్రాంతం గొప్ప ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉంది" అని యూనస్ వ్యాఖ్యానించారు. భారత్ పేరును పరోక్షంగా ప్రస్తావించి, ఈశాన్య రాష్ట్రాలను బంగ్లాదేశ్‌తో కలిపి ఓ సబ్-రీజియన్‌గా పేర్కొనడం రెచ్చగొట్టే చర్యేనని స్పష్టంగా తెలుస్తోంది.యూనస్ తన ప్రసంగంలో జాతీయవాదాన్ని ఎత్తుకున్నారు. "విదేశాంగ విధానంలో సార్వభౌమాధికారం, గౌరవం, స్వాతంత్ర్యం తిరిగి లభించాయి.. ఇకపై ఇతరుల మనల్ని మార్గనిర్దేశం చేయలేరు" అని పదే పదే నొక్కి చెప్పారు. ఇది సర్వసాధారణమే అయినప్పటికీ.. వీటిని లోతుగా విశ్లేషిస్తే ఢాకాకు అత్యంత ప్రభావవంతమైన పొరుగు దేశమైన భారత్‌నే టార్గెట్ చేసుకున్నారనేది అర్థమవుతుంది.

# ఏప్రిల్ మెదటి వారంలో అస్సాం అసెంబ్లీ ఎన్నికలు

**గువాహటి:** అస్సాం అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ మొదటి వారంలో జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకే విడతలో పోలింగ్ జరుగనున్నట్టు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఇంకా తేదీలను ప్రకటించనప్పటికీ మార్చి రెండో వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశాలున్నాయి. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీ గడువు 2026 మే 20వ తేదీతో ముగియనుంది. ఆ తేదీకి ముందే తాజా ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది.అస్సాం ఎన్నికల్లో పోటీ ప్రధానంగా అధికార బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. అస్సాంలో వరుసగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో బీజేపీ ఉంది. అయితే ఒకప్పుడు తమకు కంచుకోటగా ఉన్న రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పావులు కదుపుతోంది. పార్టీ అగ్రనేతల పర్యటనలను ఖరారు చేస్తూ ముందస్తు ప్రచారాన్ని కూడా మొదలు ం పెట్టింది.బీజేపీ సీఎం అభ్యర్థిగా హిమంతపార్టీ నుంచి రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న హిమంత బిశ్వా శర్మను మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీజేపీ ప్రకటించే అవకాశాలు బలంగా ఉన్నాయి. రాష్ట్రంలో హిమంత బిశ్వా శర్మకు ఉన్న పాపులారిటీ, అట్టడుగు స్థాయి వర్గాల్లో ఆయనకు గట్టిపట్టు ఉండటం పార్టీ విజయావకాశాలను మెరుగు పరుస్తుందని అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అస్సాంలో ఎన్నికల ప్రచార ప్లాన్‌ను కూడా బీజేపీ ఖరారు చేసినట్టు చెబుతున్నారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రముఖులు రాష్ట్రవ్యాప్తంగా పలు ర్యాలీల్లో పాల్గొననున్నారు.

# చెవుడు ముంచుకొస్తోంది జాగ్రత్త.. 2050 నాటికి ప్రతి నలుగురిలో ఒకరికి వినికిడి సమస్యే! మీ చెవులను ఇలా కాపాడుకోండి



ఈ సమస్య కేవలం వృద్ధులకు మాత్రమే పరిమితం కాకుండా, చిన్న పిల్లల నుండి యువత వరకు అందరినీ వేధిస్తోంది. ముఖ్యంగా పేద దేశాల్లో వైద్య సదుపాయాలు లేకపోవడం వల్ల 80 శాతం మంది బాధితులు నరకం అనుభవిస్తున్నారు. భవిష్యత్తులో ఈ సమస్య ఎంత తీవ్రంగా మారబోతోంది? మనం చేస్తున్న చిన్న తప్పులు మన వినికిడి శక్తిని ఎలా హరిస్తున్నాయో తెలుసుకుందాం..పొంచి ఉన్న ముప్పు..ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం 12 నుండి 35 ఏళ్ల మధ్య వయసున్న సుమారు ఒక బిలియన్ మంది యువత ప్రమాదంలో ఉన్నారు. దీనికి ప్రధాన కారణం స్మార్ట్‌ఫోన్లు, హెడ్‌ఫోన్ల ద్వారా అతి ఎక్కువ శబ్దంతో సంగీతం వినడం. భారీ శబ్దాల మధ్య గంటల తరబడి గడపడం వల్ల చెవిలోని సున్నితమైన నరాలు దెబ్బతింటున్నాయి. దీనివల్ల చిన్న వయసులోనే వినికిడి లోపం బారిన పడుతున్నారు. పిల్లల్లో వచ్చే వినికిడి సమస్యల్లో దాదాపు 60 శాతం కేసులు నివారించదగినవే అని వైద్యులు చెబుతున్నారు. సరైన సమయంలో పిల్లలకు టీకాలు వేయించాలి. గర్భధారణ సమయంలో, ప్రసవం తర్వాత మెరుగైన జాగ్రత్తలు తీసుకోవాలి. చెవిలో వచ్చే చిన్నపాటి ఇన్‌ఫెక్షన్లకు కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స అందించడం ఉత్తమం.చాలా దేశాల్లో చెవి, ముక్కు, గొంతు నిపుణులు (జుచీ), ఆడియాలజిస్టుల కొరత తీవ్రంగా ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వినికిడి పరీక్షలు చేసే సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రారంభ దశలో సమస్యను గుర్తించలేకపోతున్నారు. వినికిడి సమస్య అనేది కేవలం మాట వినపడకపోవడమే కాదు, ఇది మనిషిని మానసిక ఆందోళనకు గురిచేస్తుంది. సామాజికంగా ఒంటరితనం, ఉద్యోగాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి. వినికిడి సేవల్లో ప్రభుత్వం పెట్టే ప్రతి ఒక డాలర్ పెట్టుబడికి 16 డాలర్ల సామాజిక మరియు ఆర్థిక లాభం లభిస్తుందని ఔనూ అంచనా వేసింది.ఆధునిక సాంకేతకత అందుబాటులోకి రావడంతో హియరింగ్ ఎయిడ్‌లు, కాక్లియర్ ఇంప్లాంట్లు, స్పీచ్ థెరపీ వంటి పరిష్కారాలు ఇప్పుడు సులభంగా దొరుకుతున్నాయి. తక్కువ వనరులు ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రాథమిక పరీక్షలు నిర్వహించడం ద్వారా ఈ భారాన్ని తగ్గించవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక ప్రకారం, 2050 నాటికి ప్రతి నలుగురిలో ఒకరికి వినికిడి సమస్య వచ్చే అవకాశం ఉంది. శబ్ద కాలుష్యం పెరగడం, జీవనశైలి మారడం దీనికి ప్రధాన కారణాలు. ఇప్పుడే మనం మేల్కోకపోతే భవిష్యత్తు తరం నిశ్శబ్దంగా ఉండిపోవాల్సి వస్తుంది.చేయాల్సిన పనులు..హెడ్‌ఫోన్ల వాడకాన్ని తగ్గించడం లేదా తక్కువ శబ్దంతో వినడం.భారీ శబ్దాలు వచ్చే ప్రాంతాల్లో ఇయర్ ప్లగ్స్ ధరించడం.క్రమం తప్పకుండా చెవి పరీక్షలు చేయించుకోవడం.పరిసరాల్లో శబ్ద కాలుష్యాన్ని తగ్గించడం.వినికిడి అనేది ప్రకృతి మనకు ఇచ్చిన గొప్ప వరం. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది. చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం వల్ల ఈ పెనుముప్పు నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# ఇంట్లో కాలుష్యం తగ్గించే మొక్కలు ఇవే - మరి ఈ మొక్కల లాభాలు ఏంటో తెలుసా!

వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం, నీటి కాలుష్యం. వీటి గురించి మనం తరచూ మాట్లాడుకుంటూనే ఉంటాం. మరి ఎప్పుడైనా ఇంట్లోని కాలుష్యం గురించి ఆలోచించారా? వంట నూనెల నుంచి ఫ్లోర్ క్లీనర్ల వరకు ఎన్నో రసాయనాలు గృహంలోని గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయని మీకు తెలుసా? మనకు తెలియకుండానే ఇవి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి కాలుష్యానికి ఇప్పుడు విరుగుడు వచ్చేసింది. కొన్ని రకాల మొక్కలు పెంచడం ద్వారా ఇంట్లో వెలువడే కాలుష్యాన్నిఅరికట్టి గాలి నాణ్యతను పెంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతోనే సులభంగా వీటి పెంపకం చేపట్టవచ్చు. ఎయిర్ ప్యూరిఫైయర్‌ల కంటే కూడా ఈ మొక్కలు అద్భుతంగా పని చేస్తాయి. మరి ఏమిటా మొక్కలు. దీని ద్వారా ఏయే లాభాలు కల్గనున్నాయి. వీటిపై నిపుణులు ఏమంటున్నారు.

ఇంట్లో మొక్కలు పెట్టుకుంటే ఎన్నో లాభాలు : పట్టణీకరణతో ఇరుకు గదులున్న ఇళ్లు పెరుగుతున్నాయి. అపార్ట్ మెంట్లలో ఉండే ఫ్లాట్లలో అయితే సరైన వెంటిలేషన్ సౌకర్యం కూడా ఉండట్లేదు. చివరకు మనం వాడే డిటర్జెంట్లు, ఫ్లోర్ క్లీనింగ్‌లలో ఉండే రసాయనాలూ బయటకు వెళ్లడం లేదు. దీంతో ఇళ్లలో మనకు తెలియకుండానే కాలుష్యం కోరలు చాస్తోంది. గాలి నాణ్యత పడిపోతోంది. అయితే ఇంట్లో కొన్ని రకాల మొక్కలు పెంచుకుంటే స్వచ్ఛత చాలా వరకు మెరుగవుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఒకటి డ్రాకేనా. గాలి శుద్ధి చేయడంలో ఈ మొక్క అత్యంత ప్రాచుర్యం పొందింది. గాలి శుద్ధిలో డ్రాకెనా ముందు వరుసలో ఉంటుంది. ఈ మొక్కను సాంగ్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. వివిధ రంగులు, ఆకర్షణీయమైన ఆకారాల్లో లభిస్తుంది. వేర్లు, విత్తనాలతోనే కాకుండా కాండాన్ని కత్తిరించి నాటినా 15 రోజుల్లో పెరుగుతుంది. దీనికి ఎక్కువ నీరు అవసరం ఉంటుంది. ఈ మొక్కలు ఎలాంటి సూర్యరశ్మి పరిస్థితుల్లోనైనా పెరుగుతాయి.

సుమారు 15 రంగుల్లో ఈ మొక్క : గాలి శుద్ధిలో కీలక పాత్ర పోషించే మరో మొక్క ఆంగ్లోనెమా. దీని ఆకులు వినూత్నంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. సుమారు 15 రంగుల్లో ఈ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఆకు అడుగు కంటే ఎక్కువగా పెరుగుతుంది. వీటికి పూలు పూస్తాయి. ఈ మొక్కకు విషపూరితమైన వాయువులను పీల్చుకునే స్వభావం ఉంది. దీనికి ప్రత్యేకంగా కాండం ఉండదు. దోమలను కూడా నివారిస్తుంది. సూర్యరశ్మి నేరుగా తగలకుండా వెలుగు సోకే చోట ఈ మొక్కని ఉంచాలి. ఈ మొక్కకు పూర్తిగా సేంద్రియ ఎరువునే వాడాలి. గాలి ఎక్కువగా వీచే ప్రదేశాల్లో వీటిని పెట్టకూడదు.

"మనం తప్పకుండా క్లీన్ చేసుకుంటూనే ఉండాలి. ప్రతి రోజూ కూడా సొంతగా క్లీన్ చేసుకోవడం, వాక్యూమ్? క్లీనర్?ని వాడుకోవడం అనేది అలవాటు చేసుకోవాలి. మనం చేస్తున్న దానికి చేదోడు వాదోడుగా కొన్ని మొక్కలు కూడా ఉపయోగపడుతాయి. మనీ ప్లాంట్స్ ఇళ్లలో పెట్టుకుంటే కూడా కొంత కాలుష్యాన్ని ఆబ్జర్ చేస్తాయి. అలాగే స్నేక్ ప్లాంట్స్, రబ్బర్? ప్లాంట్స్ నేచురల్‌గా ఉండేటువంటి మొక్కలు మన చుట్టూ పెట్టుకోవాలి. వీటిని ఎక్కువగా బెడ్రూమ్‌లో, లివింగ్ రూమ్స్ గానీ పెట్టుకుని నీళ్లు పోసుకోవడం, మధ్య మధ్యలో ఎండలో పెట్టుకుంటే చాలు. ఇలా పెట్టుకోవడం అందరూ అలవాటు చేసుకుంటే ఆరోగ్యం చాలా మెరుగుపడుతుంది." – డాక్టర్? దీక్ష, వైద్య నిపుణులు

ఈ మొక్కకు కొద్ది వెలుతునే చాలట! : పెపరోమియా అనే మొక్కను రేడియేటర్ మినీ రబ్బర్ ప్లాంట్ అని కూడా పిలుస్తారు. చుట్టుపక్కల పరిసరాల్లోని అధిక ఉష్ణోగ్రతను గ్రహించే శక్తి దీనికి ఉంది. ఈ మొక్కల్ని బెడ్ రూమ్, లివింగ్ రూమ్, వాష్ రూమ్, బాల్కనీల్లో పెట్టుకోవచ్చు. గాలిలో ఉండే నీటి బిందువులను గ్రహించడం వల్ల దీనికి తక్కువ నీరు అవసరమవుతుంది. ఈ మొక్కకు కొద్ది వెలుతురే సరిపోతుంది. వీటి ఆకులు ఎక్కువ మందంగా ఉండడం వల్ల గాలిని బాగా శుద్ధి చేస్తాయి. ఆంథూరియం అనే మొక్కకు ఫ్లెమింగో ఫ్లవర్, టేల్ లీఫ్ ఫ్లవర్ వంటి పేర్లున్నాయి. ఈ జాతి మొక్కల్లో సుమారు 800 రకాలు ఉన్నాయి. దీని ఆకులు, పూలు ఆకర్షణీయంగా ఉంటాయి. చిన్నగా, పొడవుగా ఉండే పువ్వు చుట్టూ రంగుల ఆకులు ఉండి, కీటకాలను ఆకర్షిస్తాయి. ఇది గాలిని శుద్ధి చేయడంతో పాటు అందంగానూ కనిపిస్తుంది. తక్కువ సూర్యరశ్మిలో ఈ మొక్క బాగా పెరుగుతుంది. చలికాలంలో మాత్రం పూర్తిగా నిద్రావస్థలోకి వెళ్తుంది. ఆ సమయంలో జాగ్రత్తగా కాపాడుకుంటే వేసవి కాలంలో తిరిగి పెరుగుతుంది."ఇండోర్ ప్లాంట్స్ ఉండే మనకు అవి కార్బన్‌డయాక్సైడ్ తీసుకుని ఆక్సిజన్‌ని విడుదల చేస్తాయి. మనసుకు ప్రశాంతత ఉంటుంది. పొల్యూషన్? ఫ్రీ వాతావరణం ఇంట్లో ఉంటుంది. పిల్లలు ఉండే వారికి మీరే ప్రోత్సాహం చేయండి. వాళ్లకి పొల్యూషన్? ఫ్రీ



ఎలా తగ్గించుకోవాలో వివరించండి." – డాక్టర్ అభినయ, చెవి, ముక్కు, గొంతు వైద్యురాలుమదర్ ఇన్ లా టంగ్‌గా ఈ మొక్క : బ్లాక్ జీజీ మొక్క పెరుగుతున్నప్పుడు ఆకుపచ్చ ఆకులతో ఉంటుంది. క్రమంగా నల్లగా మారడం దీని ప్రత్యేకత. ఆకులు ఒకటి నుంచి మూడు అంగుళాల వరకు పెరుగుతాయి. ఆకులు నీటిని నిల్వ చేసుకుంటాయి. గాలిని బాగా శుద్ధి చేస్తుందీ మొక్క. తక్కువ వెలుతురులో కూడా బాగా పెరుగుతుంది. స్నేక్ ప్లాంట్ అనే మొక్కను మదర్ ఇన్ లా టంగ్ అని పిలుస్తారు. పొడవైన, పదునైన ఆకులు పామును పోలి ఉండటం వల్ల దీనికి స్నేక్ ప్లాంట్ అని పేరు వచ్చింది. ఇవి రాత్రి సమయాల్లో ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. వీటిని పడక గదుల్లో పెట్టుకోవచ్చు. ఎక్కువ కెమికల్స్ ఉండే కర్మాగారాల్లో వీటిని విరివిగా పెంచాలని నిపుణులు సూచిస్తుంటారు. తక్కువ వెలుతురున్నా ఈ మొక్క తట్టుకుంటుంది. ఎక్కువ నారు పోస్తే మాత్రం వేర్లు బలహీనమై చనిపోయే అవకాశం ఉంటుంది.ఈ మొక్కలను సులువుగా ఇంట్లోనే : మనీప్లాంట్‌గా పిలిచే పోలోస్, సాన్సవేరియా, పీస్లిల్లీ, అలోవీరా, బోస్టెన్ పెర్న్, పిండెంద్రాన్ వంటి రకాల్ని సులువుగా ఇళ్లల్లో పెంచుకోవచ్చు. ఇవన్నీ ఇళ్లలోని కాలుష్యాన్ని కట్టడి చేసి స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. దీంతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు ఇళ్లల్లో ఉండే కాలుష్యం కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అటువంటి వారికి ఈ మొక్కల పెంపకం ఉపశమనం కలిగిస్తుంది.ఎన్నో లాభాలు : మొక్కల్ని పెంచాలంటే ఎండ అవసరం అనుకుంటాం. కానీ ఇంట్లోనే తగిన వెలుతురుతో అందంగా ఎదిగే మొక్కలెన్నో ఉన్నాయి. ఇలా ఇండోర్ లో వాటిని పెంచితే ఎన్నో లాభాలు ఉన్నాయి. మొక్కలున్న పరిసరాల్లో ప్రాణ వాయువు ఉంటుంది. కళ్లకు ఇంపుగా, మనసుకి ఆహ్లాదం కలుగుతుంది. పనిచేసే చోట పెంచితే ఒత్తిడి అదుపులో ఉంటుంది. ఏకాగ్రత పెరుగుతుంది. వీటిని పరోక్షంగా వెలుతురు వచ్చే చోటకానీ, లైట్ కింద కానీ పెడితే చాలు చక్కగా ఎదుగుతాయి. ఏసీల వల్ల కిటికీలు మూసి ఉంచుతాం.30 శాతం తగ్గినట్లుగా అధ్యయనాలూ : ఫలితంగా ఉపిరి అందకపోవడం, ఆస్తమా, దగ్గు, అలర్జీల వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేకాదు మనం ఇంట్లో వాడే క్లీనింగ్ సొల్యూషన్స్ ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి వాటి నుంచి విడుదలయ్యే రసాయనాలను కొన్ని రకాల మొక్కలు గ్రహిస్తాయి. గాలిలోని దుమ్మని తగ్గిస్తాయి. వీటిని ఇంటిలో అమర్చుకోవడం వల్ల గాలిలోని దుమ్ము 30 శాతం తగ్గినట్లుగా అనేక అధ్యయనాలూ చెబుతున్నాయి. శబ్ద కాలుష్యం ఎక్కువగా ఉన్నచోట మొక్కల్ని పెంచితే... ఇబ్బంది కచ్చితంగా కొంతైనా తగ్గుతుందని నిపుణులు సలహా ఇస్తున్నారు. అనేక రకాల ఇండోర్ మొక్కల్ని సులువుగా ఇంటిలోనే పెంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని హితవు పలుకుతున్నారు.పెరుగుతున్న ఇండోర్ ప్లాంట్స్ ఉపయోగం : ఇండోర్ ప్లాంట్స్ వల్ల ఆరోగ్యం పెరగడంతో పాటు ఇల్లు ఎంతో అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుందని వీటిని పెంచుకుంటున్న వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఇండోర్, అవుట్ డోర్ మొక్కల అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయంటున్నారు. దీంతో ఈ రంగం మీద ఆధారపడి ఉపాధి పొందుతున్న వారికి సంఖ్య పెరుగుతోంది. వేడుకల సందర్భంగా, పెద్దలను మర్యాద పూర్వకంగా కలిసే సమయంలోనూ బొకేలకు బదులు ఈ మొక్కలను అందించాలని కోరుతున్నారు. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయంటున్నారు. గతంతో పోలిస్తే ఇండోర్ అవుట్‌డోర్ మొక్కల పెంపకానికి ప్రజలు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ పెంపకానికి అందమైన కుండీలను ఎంపిక చేసుకుంటున్నారు.

# రోజూ ఒక గ్లాస్ జామపండు జ్యూస్ తాగితే ఏమవుతుంది.. ఈ నిజాలు తెలిస్తే అస్సలు వదలరు..



సాధారణంగా మనకు తక్కువ ధరలో, సులభంగా దొరికే పండ్లలో జామపండు ఒకటి. అయితే దీనిని కేవలం ఒక సామాన్యమైన పండుగా తీసిపారేయకండి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జామపండులో ఉండే పోషకాలు ఖరీదైన బ్లూబెర్రీస్ వంటి పండ్లకు ఏమాత్రం తీసిపోవు. ముఖ్యంగా జామపండును ముక్కలుగా తినడమే కాకుండా రసం రూపంలో తీసుకోవడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయని తాజా అధ్యయనాలు ఎందుకు జామ రసం తీసుకోవాలి?: జామలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నారింజ పండుతో పోలిస్తే జామలో విటమిన్ సి శాతం ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఎందుకు జామ రసం తీసుకోవాలి?: జామలో విటమిన్ సి, యాంటఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నారింజ పండుతో పోలిస్తే జామలో విటమిన్ సి శాతం ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది.రోగనిరోధక శక్తికి బాసట: మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నుండి తప్పించుకోవాలంటే శరీరంలో రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. ప్రతిరోజూ జామ రసాన్ని తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్ సి అందుతుంది. తద్వారా తరచూ అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చు.రోగనిరోధక శక్తికి బాసట: మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నుండి తప్పించుకోవాలంటే శరీరంలో రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. ప్రతిరోజూ జామ రసాన్ని తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్ సి అందుతుంది. తద్వారా తరచూ అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చు.మధుమేహ వ్యాధిగ్రస్తులకు వరం: జామపండు తీయ్యగా ఉన్నప్పటికీ.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లో-గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎటువంటి భయం లేకుండా జామ రసాన్ని తమ డైట్‌లో చేర్చుకోవచ్చు.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు వరం: జామపండు తీయ్యగా ఉన్నప్పటికీ.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లో-గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎటువంటి భయం లేకుండా జామ రసాన్ని తమ డైట్‌లో చేర్చుకోవచ్చు.గుండె ఆరోగ్యం: జామలో ఉండే మెగ్నీషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు జామ రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం మంచిది.గుండె ఆరోగ్యం: జామలో ఉండే మెగ్నీషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు జామ రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం మంచిది.జీర్ణక్రియ: జామలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కొంతమందికి జామకాయను నేరుగా తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు రసం రూపంలో తీసుకోవడం వల్ల మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.జీర్ణక్రియ: జామలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కొంతమందికి జామకాయను నేరుగా తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు రసం రూపంలో తీసుకోవడం వల్ల మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.మెరిసే చర్మం.. దృఢమైన జుట్టు: జామ రసం కేవలం అంతర్గత ఆరోగ్యానికే కాదు, బాహ్య సౌందర్యానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు చర్మానికి సహజమైన మెరుపును ఇవ్వడమే కాకుండా జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి.మెరిసే చర్మం.. దృఢమైన జుట్టు: జామ రసం కేవలం అంతర్గత ఆరోగ్యానికే కాదు, బాహ్య సౌందర్యానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు చర్మానికి సహజమైన మెరుపును ఇవ్వడమే కాకుండా జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి.

# వేసవి కంటే ముందే భగ్గుమన్న భాగ్యనగరం - రెండు నెలల్లో 100కు పైగా అగ్నిప్రమాదాలు



భవనాల్లో చెలరేగుతున్న మంటలు! ఎగిసి పడుతున్న అగ్నికీలలు! ప్రాణాలు కోల్పోతున్న చిన్నారులు, మహిళలు! భయాందోళనకు గురవుతున్న జనాలు! వరుస అగ్ని ప్రమాదాలతో ప్రస్తుతం హైదరాబాద్‌లో నెలకొన్న పరిస్థితి. నగరంలో ఫైర్ యాక్సిడెంట్లు తరచూ సంభవించడం ఇప్పుడు సాధారణ విషయంగా మారింది. ఈ ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు కోల్పోవడమే కాదు, కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవిస్తోంది. ఇందుకు చాలా ఉదాహరణలే ఉన్నాయి. వీటిని నివారించడానికి ప్రభుత్వాలు, అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం శూన్యం.బూడిద అవుతున్న సంతోషాలు : హైదరాబాద్ నగరంలో నిత్యం ఏదో ఒక చోట అగ్ని రాజుకోవడం సాధారణ విషయంగా మారింది. భారీ అగ్ని ప్రమాదాలు జరిగితే పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళనకర అంశంగా మారింది. సాధారణంగా ఏడాది పొడవునా అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి. ఐతే వస్తున్నది ఎండాకాలం. మిగతా సమయాలతో పోలిస్తే వేసవిలో ప్రమాదాలు మరింత ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఫిబ్రవరి నెల నడుస్తోంది. ఎండలు ఇప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నాయి. కానీ, హైదరాబాద్‌లో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు బట్టి చూస్తే రాబోయే వేసవిలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అనే ఆందోళన వ్యక్తం అవుతోంది.రెండు నెలల్లో వరుస ప్రమాదాలు : 2026 ప్రారంభంలో అంటే రెండు నెలలు గడవకముందే వరస అగ్నిప్రమాదాలు నగర వాసుల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు, రాజకీయ నాయకులు స్పందించడం, విచారణ జరిపి బాధ్యులను శిక్షిస్తామని చెప్పడం షరామామూలే అయిపోయింది. ఈ మధ్య కాలంలో జరిగిన అగ్ని ప్రమాదాలను పరిశీలిస్తే జనవరి 24న అబిడ్స్‌లోని బచ్చాస్ ఫర్నిచర్ దుకాణంలోని సెల్లార్‌లో మంటలు చెలరేగాయి. అక్కడ చిక్కుకున్న ఇద్దరు పిల్లలను కాపాడేందుకు ముగ్గురు వ్యక్తులు వెళ్లారు. మంటలు అధికం కావడంతో బయటికి రాలేక ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి చెందారు. 2023 నవంబర్‌లో నాంపల్లి బజార్‌ఘాట్‌లోని ఓ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 9 మంది మృతి చెందగా, 16 మంది గాయపడ్డారు. సెల్లార్‌లో భవన యజమాని అక్రమంగా రసాయనాలు నిల్వ చేయడమే ప్రమాదానికి కారణవేసవి కంటే ముందే మంటలు : వేసవి రాకముందే హైదరాబాద్‌లో ప్రమాదాలు ప్రారంభం అయ్యాయి. ఫిబ్రవరి 5న చిక్కడపల్లి గాంధీనగర్‌లోని సుధామ మహిళల పీజీ వసతి గృహంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో 15 మంది యువతులు, మహిళలు అందులోనే ఉన్నారు. మంటలు చూసి వెంటనే బయటికి పరిగెత్తారు. లోపల చిక్కుకున్న ఇద్దరిని అగ్నిమాపక సిబ్బంది నిచ్చెన ద్వారా కాపాడారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. అలాగే, 8వ తేదీన మలక్‌పేట్‌లోని అక్బర్‌బాగ్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుకున్న భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఫైర్ సిబ్బంది లోపలున్న తల్లి, కుమారుడితో పాటు 2 కుక్కలను కాపాడారు.

"అగ్ని ప్రమాదం జరిగినప్పుడు దుకాణాల కింద సెల్లార్ ఉన్న వారు అక్కడ సిలిండర్? వంటి మండే వస్తువులు పెట్టడం వలన అది ఎన్నో ప్రమాదాలకు దారి తీస్తుంది. అలాగే అపార్టమెంట్స్?లో ఉండే కొందరు మెట్ల మార్గాన్ని వివిధ వస్తువులతో మూసి వేస్తారు. అలాంటి సమయంలో భవనంలో మంటలు వ్యాపిస్తే, లిఫ్ట్?లు పనిచేయవు. అప్పుడు మెట్ల మార్గం ఒకటే ఉంటుంది. అలాంటి చోట జరిగే ప్రమాదాల్లో మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. అది గమనించి, మేం జీహెచ్ఎంసీ, ఎలక్ట్రిసిటీ వారితో కలిసి నిబంధనలు పాటించని దుకాణాలను సీజ్? చేశాం. తర్వాత వ్యాపార సంఘాల వారు అందరూ వచ్చి రిక్వెస్ట్? చేయడంతో వాళ్లకి ఒక నెల పాటు సమయం ఇచ్చి ప్రతి రోజు వారితో డ్రిల్ చేపిస్తున్నాం.?" – రంగనాథ్, హైడ్రా కమిషనర్కార్? షోరూంలో చెలరేగిన మంటలు : రాజేంద్రనగర్ అత్తాపూర్‌లోని ఓ కార్ షోరూంలో 9 తేదీన అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు భయాందోళనలకు గురై బయటకు పరుగులు తీశారు. దాదాపు 90 మందిని అగ్నిమాపక సిబ్బంది అక్కడ నుంచి ఖాళీ చేయించారు. ప్రమాదం సమయంలో షోరూంలో సుమారు 50 కార్లు ఉండగా వాటిలో 3 అగ్నికి ఆహుతయ్యాయి. మరికొన్ని పాక్షికంగా కాలిపోయాయి. రెండు రోజుల క్రితం మియాపూర్ నారాయణ పాఠశాల భవనంలో కూడా షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. బిల్డింగ్‌లో దట్టమైన పొగలు అలుముకున్నాయి. దీంతో అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యం విద్యార్థులను బయటికి తరలించటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.అగ్నిలో మూడు తరాలు ఆహుతి : నగర చరిత్రలోనే పెను విషాద ఘటనగా పేర్కొనే అగ్నిప్రమాదం 2025 మే నెలలో జరిగింది. చార్మినార్‌కు సమీపంలోని ఓ ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది దుర్మరణం చెందారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్టు అగ్నిమాపక శాఖ అధికారులు గుర్తించారు. బాధాకరమైన విషయం ఏంటంటే మృతుల్లో 3 తరాలు ఉండడం. 2022లో సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్ భవనం సెల్లార్‌లో ఇ-బైక్ బ్యాటరీలు నిల్వ ఉంచడంతో షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగి 8 మంది మృత్యువాత పడ్డారు. 2023లో సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి ఆరుగురు ప్రాణాలు వదిలారు. ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో జరిగిన అగ్నిప్రమాదాలు లెక్కకు మిక్కిలి ఉన్నాయి."అందరు బట్టలు, ఫర్నిచర్? దుకాణాల్లోని సెల్లార్లను తమ గోడౌన్?లా వాడుకుంటున్నారు. అక్కడ దుస్తులు లేదా ఫర్నిచర్?కు అవసరమయ్యే చెక్కలు స్టోర్? చేయడం వలన అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో చాలా వేగంగా మంటలు వ్యాపిస్తాయి. ఇలా స్టోరేజ్? చేయడం వలన అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి." – స్వాతిక గుప్తా, ఫైర్ సేఫ్టీ నిపుణురాలు

# వన్యప్రాణులను కాపాడుకుందాం !

ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గంఅడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500



మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్ల వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.




# ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

**● నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17:** సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్దార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్దార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్దార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్దార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17**: వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5 వేల డాలర్ల మార్కు నుంచి 4,930 డాలర్ల స్థాయికి పడిపోవడంతో దేశీయంగా కూడా ధరలు దిగొచ్చాయి. దానికి తోడు డాలర్ విలువలో మార్పులు కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

# గంజాయితో మహాశివుడికి అపచారం

**దుండుగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం**

**తక్షణ చర్యలకు సజ్జన్నార్ ఆదేశం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 17:**శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి



బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.



# జగన్ అక్రమాస్తుల కేసు

**● ఐఎఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17: వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది. ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఎఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది. ఆమె లంచం కూడా డిమాండ్ చేసినట్టు సాక్ష్యాలు వాంగ్మూలం ఇచ్చారని సుప్రీం ధర్మాసనానికి సిబిఐ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

# మేకలపై చిరుత దాడి

**అనంతపురం,ఫిబ్రవరి 17:**

గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారులతో పోస్ట్‌మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ అస్థిత్వ శిఖరం కేసీఆర్

**- కెసిఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**





**పరిగి ఫిబ్రవరి 18 :** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బీఆర్ఎస్ నాయకులతో కలసి కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, అనంతరం నాయకులతో కలిసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా, తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చారని వారు గుర్తుచేశారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పన, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం కావాలంటే రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు, పరిగి నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి రెడ్డి కాన్వాయ్ పై కాంగ్రెస్ కార్యకర్తల రాళ్ల దాడి

**- చైర్మన్ పదవి ఇస్తామని ఇంత మోసం చేస్తారా**
**- తిరుపతి రెడ్డి చేసిన మోసన్ని ప్రశ్నిస్తే లాటి చార్జ్ చేయిస్తారా**
**- వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తాం బాధితుడు కౌన్సిలర్**





**కొడంగల్ ఫిబ్రవరి 18 :** మున్సిపల్ చైర్మన్, ను చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థికి మాట ఇచ్చి మూడు కోట్లు ఖర్చు చేయించి తీరా తనను కాదని మరొకరికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడమే కాకుండా ప్రశ్నించిన బాధితుడి అనుచరులపై పోలీసులతో లాటి ఛార్జ్ చేయించిన ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణపేట, జిల్లా మద్దూరు మున్సిపల్ చైర్మన్, పదవి ఇప్పిస్తానని బంగారు గోవింద్ ముదిరాజ్, కు మాట ఇచ్చి గోవింద్ తో మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేయి ంచిన తర్వాత మరొకరికి చైర్మన్ పదవి ప్రకటించడంతో గోవింద్ అనుచరులు తన గెలుపుకు పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తిరుపతి రెడ్డి, కాన్వాయ్, ను అడ్డుకొని మద్దూరు మున్సిపల్ చైర్మన్ పదవి ముదిరాజ్, లకు ఇస్తామని మాకు మోసం చేసి మరొకరికి ఎలా ఇస్తారంటూ ప్రశ్నిస్తూ కాన్వాయ్, వెళ్లకుండా అడ్డంగా నించొని నిరసన చేపట్టడంతో సొంత పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలని చూడకుండా పోలీసులతో ఇష్టం వచ్చినట్టు లాఠీచార్జి చేయించిన తిరుపతి రెడ్డి, తీరుకు నిరసనగా ఒక్కసారిగా కార్యకర్తలు అందరూ రాళ్లతో కాన్వాయ్ పై దాడికి పాల్పడ్డారు. అనంతరం పోలీసులు, ఎక్కడికక్కడ లాటి ఛార్జ్ చేయడంతో గొడవ సర్దమనేది దీంతో తిరుపతిరెడ్డి అక్కడి నుండి వెళ్లిపోయారు అనంతరం బాధితుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి తాజా కౌన్సిలర్ గోవిందు తన అనుచరులు మీడియాతో మాట్లాడుతూ.... నిరంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ.. ప్రతిపక్ష నాయకుల ఆరోపణలు ఖండిస్తూ... పార్టీకి కట్టుబడి పనిచేసిన నాకు తిరుపతి రెడ్డి, ఇంత మోసం చేస్తాడని అనుకోలేదని గోవింద్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిరెడ్డి చెప్పిన మాటకు కట్టుబడి మూడు కోట్ల రూపాయలు అప్పు చేసి మరి ఖర్చు చేసుకున్నాను కానీ తీరా చూస్తే నాకు ఇంత మోసం చేసి మరొకరికి చైర్మన్ పదవి ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్ అని తిరుపతి రెడ్డి తీరుపై మండిపడ్డారు. ఏ హోదా లేకపోయినా అధికారులు సైతం అతడికి రాచ మర్యాదలు చేస్తున్నారు. నియోజకవర్గంలో జరిగిన పార్టీ కార్యక్రమాలలో సైతం ముదిరాజ్ బిడ్డలను అవమానిస్తూ అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్నారు. అంటూ వారు మండిపడ్డారు. అధికారం ఉందని విర్రవీగుతున్న మీకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని వారు హెచ్చరించారు.

# మహిళా హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ఫిబ్రవరి 18 :** మహిళా దారుణ హత్య కేసులో వికారాబాద్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య, అత్యాచార కేసులో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ వికారాబాద్ ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడిస్తూ, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. 2024లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమామిడి గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం కాగా, తిమ్మాపురం మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ టౌన్ ఎస్ఐ అనిత క్రైమ్ నంబర్ 30/2024 కింద ఐపిసి సెక్షన్లు 302, 376, 379, 404, 201 కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీస్ అధికారులు భాదితురాలు చేవెళ్ళ గ్రామానికి చెందిన ఎర్రోల్ల అనుసుజ గా గుర్తించినారు టెక్నికల్, శాస్త్రీయ ఆధారాలతో నిందితుడు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన తలారి బాబు, అలియాస్ అవుసుపల్లి బాబు, 32 ఏళ్లు అని గుర్తించి అరెస్ట్ చేసి, పక్కా ఆధారాలతో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిహెచ్. చంద్ర కిషోర్, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, వికారాబాద్) నిందితుడిపై నేరం రుజువు కావడంతో సెక్షన్ 302 ఐపీసీ హత్య కింద జీవితకాల కారాగార శిక్ష రూ.5,000 జరిమానా, సెక్షన్ 201 × ఐపిసి ఆధారాల చెరిపివేత కింద 7 ఏళ్ల జైలు శిక్ష మరియు రూ. 2,000, జరిమానా, అలాగే సెక్షన్ 404 ఐపిసి సొత్తు అపహరణ కింద 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2,000, జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన దర్యాప్తు అధికారులు ఏ.అంజనేయులు, టి. శ్రీను, ఏ. నాగరాజు, బి. భీమ్ కుమార్, కె. రఘు కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. అలాగే, కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దౌస్ ని, సాక్ష్యాధారాల సమర్పణలో విశేష కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఎల్. నరేందర్, జి. మాణిక్ ప్రభు మరియు లైజన్ ఆఫీసర్ ఎస్. నిరంజన్ గౌడ్ ని ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# తక్కువ తిన్నా అసిడిటీ వస్తోందా అసలు కారణాలు ఇవే..



ఈ రోజుల్లో అసిడిటీ, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు చాలా సాధారణంగా మారాయి. ఇవి కేవలం కారం ఎక్కువ తినడం వల్ల మాత్రమే కాకుండా, కొన్ని సందర్భాల్లో కడుపులో ఆమ్లం (ఆసిడ్) తక్కువగా ఉత్పత్తి కావడం వల్ల కూడా వస్తాయి. కడుపులో ఉత్పత్తి అయ్యే హైడ్రోక్లోరిక్ ఆమ్లం ఆహారాన్ని జీర్ణం చేయడంలో, పోషకాలను శరీరం గ్రహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.వయస్సు పెరగడం, ఎక్కువకాలం యాంటాసిడ్ మందులు వాడడం, ఒత్తిడి, పోషక లోపాలు, ముఖ్యంగా జింక్, విటమిన్ దీ12 లోపం కడుపులో ఆమ్లం ఉత్పత్తిని తగ్గిస్తాయి. ఈ పరిస్థితిలో ఆహారం సరిగా జీర్ణం కాక కడుపులో ఎక్కువసేపు ఉంటుంది. దీనివల్ల గ్యాస్, కడుపులో ఉబ్బరం, ఛాతీలో మంట, పుల్లని త్రేనుపు, గొంతులో మంట వంటి సమస్యలు వస్తాయి. అంతేకాకుండా సరైన సమయానికి తినకపోవడం, టీ, కాఫీ, కార్బొనేటెడ్ పానీయాలు ఎక్కు వగా తాగడం, వేయించిన, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవడం, ఎక్కువసేపు ఆకలితో ఉండటం, ఒక్కసారిగా ఎక్కువగా తినడం కూ డా అసిడిటీకి కారణమవుతాయి. ధూమ పా నం, మద్యం సేవించడం, కొన్ని మందుల దు్ష్ప్రభావాలు, హార్మోన్ల మార్పులు కూడా ఈ సమ స్యను పెంచుతాయి.అసిడిటీని నివారించే చిట్కా లు..రోజూ సమయానికి, సమతుల్య ఆహారం తీసుకోవాలి.ఒక్కసారిగా ఎక్కువ తినకుండా, కొద్దికొద్దిగా పలుమార్లు తినాలి.వేయించిన, చాలా కారంగా ఉండే ఆహారాలను తగ్గించాలి.

తిన్న వెంటనే పడుకోకుండా కనీసం 30 నిమిషాలు నడవాలి.రోజుకు

తగినంత నీరు తాగాలి.ఒత్తిడిని తగ్గించడానికి యోగా, ధ్యానం చేయాలి.టీ, కాఫీ, గ్యాస్ పానీయాల వినియో గాన్ని తగ్గించాలి.ఈ చిన్న జాగ్రత్తలు పాటిం చడం ద్వారా అసిడిటీ సమస్యను నియం త్రిం చవచ్చు. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# కుల్కచర్ల లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న మండల పార్టీ నాయకులు**

**పరిగి ఫిబ్రవరి 18 :**
తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వివేకానంద విగ్రహం ముందు కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ కెసిఆర్ సార్ జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ వివిధ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు, మాట్లాడుతూ.. తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కెసిఆర్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని చెప్పారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు,
బెదిరింపులకు పాల్పడిన చెప్పు కోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. రేండేళ్ల తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమే అని అన్నారు.మాకు మీరు చాలా నేర్పించారని, మేము అధికారంలోకి వచ్చాక అమలు చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ జన్మదిన వేడుకలలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు





పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆకలి లేకపోవడం వ్యాధికి సంకేతమా

ఆకలి మన ఆరోగ్యానికి ముఖ్యమైన సూచిక. శరీరానికి శక్తి అవసరమైనప్పుడు సహజంగా ఆకలి వేస్తుంది. అయితే ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండా ఆకలి తగ్గిపోతే దాన్ని సాధారణంగా తీసుకోవడం సరైంది కాదు. ఇది శరీరంలో జరుగుతున్న కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. కాబట్టి, ఆకలి తగ్గుతుంటే నిర్లక్ష్యం చేయకుండా.. దాని వెనుక ఉన్న కారణాలను తెలుసుకోవడం అవసరం.ఆకలి తగ్గితే వచ్చే సమస్యలివే..సమయానికి, సరైన పరిమాణంలో ఆహారం తీసుకోకపోతే శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. దీని వల్ల బలహీనత, తలతిరగడం, చిరాకు, అలసట, పనిపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీర్ఘకాలంగా ఆకలి లేకపోతే బరువు తగ్గడం, పోషకాహార లోపం, చర్మం, జుట్టు సమస్యలు, నిద్రలేమి వంటి సమస్యలు కూడా కలగవచ్చు. రోజువారీ పనులు చేయడం కూడా కష్టంగా అనిపించవచ్చు.ఆకలి తగ్గడం వ్యాధులకు సంకేతమానిరంతరం ఆకలి లేకపోవడం.. కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. ముఖ్యంగా జీర్ణ సమస్యలు( గ్యాస్, ఆమ్లత్వం, ఉబ్బరం) థైరాయిడ్ సమస్యలు, రక్తహీనత (బలహీనత, అలసట) కాలేయం లేదా మూత్రపిండాల సమస్యలు, దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్లు, హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు ఈ కారణాల వల్ల ఆకలి తగ్గిపోవచ్చు.ఆకలి తగ్గడం 2--3 వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగితే, లేదా బరువు వేగంగా తగ్గితే, తరచుగా బలహీనంగా అనిపిస్తే, తిన్న తర్వాత వాంతులు వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం అవసరం.

ఇది శరీరం ఇచ్చే హెచ్చరిక సంకేతం కావచ్చు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు..సమయానికి ఆహారం తీసుకోవాలి.

ఎక్కువసేపు ఖాళీ కడుపుతో ఉండకూడదు.పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలి.



జంక్ ఫుడ్, వేయించిన పదార్థాలు తగ్గించాలి.రోజుకు తగినంత నీరు తాగాలి.బాగా నిద్రపోవాలి.

రోజూ తేలికపాటి వ్యాయామం లేదా వాకింగ్ చేయాలి.యోగా, ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలి.

ఆకలి తగ్గడం చిన్న సమస్యలా
అనిపించినప్పటికీ, ఇది కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతం కావొచ్చు.
కాబట్టి దీన్ని నిర్లక్ష్యం చేయకుండా,
సరైన ఆహారం, జీవనశైలి పాటించడం
ద్వారా నియంత్రించుకోవాలి. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం
ద్వారా
సమస్యను ముందుగానే గుర్తించి
నివారించవచ్చు.

బుధవారం, ఫిబ్రవరి 18, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 10

## మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు

**తెలంగాణ : ఫిబ్రవరి 17 :** మార్చి 16 నుంచి పాఠశాలలు ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహణ. 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం అందజేత.
పదో తరగతి పరీక్ష కేంద్రాలున్న పాఠశాలలు:మధ్యాహ్నం 1:00 నుంచి సాయంత్రం 5:00 వరకు నిర్వహణపరీక్షలున్నంతకాలం 10వ తరగతి స్పెషల్ క్లాసులు.వేసవి సెలవులు:ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకుజూన్ 12 నుంచి 2026--27 కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం.
రంజాన్ ప్రత్యేక వెసులుబాటు:ఉర్దూ మీడియం పాఠశాలలు ఉ డైట్ కళాశాలలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి 20 వరకుఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 1:30 వరకుమార్చి 20 తర్వాత అదనపు తరగతులు నిర్వహణపాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ వెల్లడించారు.

## అరుదైన పక్షి,ముట్టుకుంటే మటాషే



**ఫిబ్రవరి 17, :**ప్రకృతిలో పాములు,కప్పలు విషపూరితంగా ఉండటం మనకు తెలుసు,కానీ న్యూగినియా అడవుల్లో కనిపించే హుడెడ్ పిటోహుయ్ అనే పక్షి అత్యంత ప్రమాదకరమైనది.నారింజ,నలుపురంగుల్లోఅందంగా కనిపించే ఈపక్షి ఈకలు, చర్మం, మాంసంలో బాట్రాకోటాక్సిన్ అనే శక్తివంతమైన విషం ఉంటుంది. దీనిని తాకినా లేదా తిన్నా తీవ్రమైన నాడీ సంబంధిత సమస్యలు,తిమ్మిరి,చివరకు పక్షవాతం వచ్చే అవకాశం ఉంది.

## చెన్నారావుపేట మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట: 17 ఫిబ్రవరి :**వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాల్నే వెంకన్న గారు మాట్లాడుతూ: బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి పాలన వరకు ప్రతి దశలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపో తుంది. ఆయన లేకపోతే తెలంగాణ రాష్ట్రం సాధ్యమే కాదని చెప్పాలి. తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం అందించిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని అన్నారు.అలాగే రైతుబంధు, మిషన్ భగీరథ, ఆరోగ్యశ్రీ విస్తరణ, గురుకుల పాఠశాలల స్థాపన వంటి సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లిన నాయకుడిగా కేసీఆర్ ఎప్పటికీ గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకల్లో మండల నాయకులు, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కె.తిరుపతి రావు మరణవార్త జీర్ణించుకోలేని వార్త:మాజీ డిప్యూటీ సీఎం పి.రాజన్న దొర



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఫిబ్రవరి 17**
పుడమితల్లి ఒడిలో నిస్వార్థ సేవలు అందిస్తూ నిత్యం వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేసే మహోన్నత వ్యక్తిత్వం గల పాచిపెంట మండల వ్యవసాయశాఖ అధికారి కొల్లి.తిరుపతిరావు (50 సంవత్సరాలు) గుండెనొప్పి రావడంతో విజయనగరం లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం హఠాన్మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి,మాజీ గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక.రాజన్నదొర మంగళవారం సాలూరు పట్టణం వెలమపేటలో ఉన్న కొల్లి.తిరుపతిరావు నివాసానికి వెళ్లి ఆయన భౌతికాయాన్ని సందర్శించి పూలమాల వేసి దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.ఆయన ఆకస్మిక మృతి చాలా బాధాకరమని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరానన్నారు.ఈ సందర్భంగా ఏ.ఓ కుటుంబ సభ్యులతో మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.రైతులు పట్ల ఎనలేని సేవలు అందించారని పలువురు కొనియాడారు. ఆయన హఠాన్మరణం జీర్ణించుకోలేని వార్త అని,విధి నిర్వహణలో ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తోటి ఉద్యోగులు కన్నీటి పర్యంతమయ్యారు.

# బిరుదు వారసునికి చైర్మన్ పదవి అందించిన ఎమ్మెల్యే



**ఓదెల : ఫిబ్రవరి 17 :** పెద్దపెల్లి జిల్లా స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆశయం నెరవేర్చి వారసునికి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి అందించిన ఘనత స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకే దక్కిందని తెలంగాణ ఉద్యమకారుల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్మన్గా ఎన్నికైన బిరుదు రాధాకృష్ణను గుండేటి ఐలయ్య మిత్ర బృందం తో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీసీ బిడ్డగా బలహీన వర్గాల నేత బిరుదు రాజమల్లు ద్వారా బీసీల అభ్యున్నతికి బాటలు వేసిన ఘనత బీసీ సమా జానికి దక్కిందని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాటు అందించిన బిరుదు రాజమల్లు మరణానంతరం స్థానిక ఎమ్మెల్యే విజయరామరావు ఆయన కుటుంబానికి చేదోడుగా ఉంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి రాజమల్లు వారసునికి చైర్మన్ పదవిని అందించడం ఎంతో గొప్పతనమని బీసీలకు న్యాయం చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు కు బీసీ సమాజం రుణపడి ఉంటుందని సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు నాయకులు అశోక్ పటేల్, కలీం తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిన దండే విట్టల్

- నూతన మున్సిపల్ ఛైర్పర్సన్ సహిన్ సుల్తానా ను,ఎమ్మెల్సీ దండేవిటల్ ను
- శాలువాలతో సన్మానించిన డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ





**ఆసిఫాబాద్: ఫిబ్రవరి 17,** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవే యడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ దండే విట్టల్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో ఘనంగా సన్మానిం చారు. అదేవి ధంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ సహీన్ సు ల్తానా ను కూడా శాలువాతో సన్మానించి అభినందనలు తెలి పారు.ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి కృషి చేసిన పార్టీ నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి ఇకపై రానున్న రోజుల్లో కాగజ్ నగర్ మున్సీపాలిటీ ను అభివృద్ధి పథంలో తీర్చి దిద్దాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేము మీకు ఎల్లవేళలా అండగా ఉంటామని సూచించారు.
అలాగే కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన మున్సిపల్ వార్డు కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజల నమ్మకాన్ని నిల బెట్టే విధంగా సమిష్టిగా పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని సూ చించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేడి టీ, కాఫీ వల్ల నాలుక కాలిందా ఇలా చేస్తే వెంటనే రిలీఫ్..



వేడివేడిగా టీ, కాఫీ లేదా ఆహారం తినేటప్పుడు నాలుక కాలడం చాలా సాధారణం. వేడి పదార్థం ఒక్కసారిగా నాలుకను తాకినప్పుడు మంట, నొప్పి, కొన్నిసార్లు చిన్న పొక్కులు కూడా ఏర్పడతాయి. సాధారణంగా ఇది కొన్ని రోజుల్లో తగ్గిపోతుంది. అయితే సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఈ మంటను త్వరగా తగ్గించుకోవచ్చు.చల్లని పదార్థాలు తీసుకోండి..నాలుక కాలిన వెంటనే చల్లని పదార్థాలు తీసుకోవడం మంచిది. ఐస్ ముక్కను నోటిలో ఉంచడం లేదా చల్లని నీరు తాగడం వల్ల మంట తగ్గుతుంది. ఇది నాలుకకు చల్లదనం ఇచ్చి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
పసుపు ఉపయోగించండి..పసుపులో సహజంగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మంటను తగ్గించడంలో సహాయపడతాయి. కొద్దిగా పసుపు, తేనె, పాలు కలిపి పేస్ట్‌లా చేసి నాలుకపై మెల్లగా రాయాలి. కొన్ని నిమిషాల తర్వాత నోరు కడుక్కుంటే ఉపశమనం లభిస్తుంది.ఉప్పు నీరు తీసుకోండి..గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మంట తగ్గుతుంది. ఇది నాలుకను శుభ్రంగా ఉంచి ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే నోటిలోని బ్యాక్టీరియాను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.
వేడి ఆహారాలను నివారించండి..నాలుక కాలినప్పుడు వేడి ఆహారం, మసాలా పదార్థాలు, వేడి పానీయాలు తీసుకోవడం మంటను మరింత పెంచుతుంది. కాబట్టి నాలుక పూర్తిగా మామూలు స్థితికి వచ్చే వరకూ.. చల్లటి, మృదువైన ఆహారం తీసు కోవడం మంచిది.నాలుక కాలడం చిన్న సమస్యలా కనిపించినా, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే అసౌకర్యం కలిగిస్తుంది. చల్లని పదార్థాలు, సహజ చిట్కాలు ఉపయోగించడం, వేడి ఆహారాన్ని కొంతకాలం దూరంగా ఉంచడం ద్వారా త్వరగా ఉపశమనం పొందవచ్చు.

# ఏఐపై ముందే చెప్పిన బాబా వంగా.. 2026 గురించి తీవ్ర హెచ్చరిక



అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగులను ఇళ్ళకు పంపించాయి. దీంతో కృత్రిమ మేధస్సు పరిశ్రమపై అతి అంచనా, ఉద్యోగ కోతల భయాలతో ఐటీ రంగం అనిశ్చితిలో చిక్కుకుంది. మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఒరాకిల్, గూగుల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి ప్రముఖ ఐటీ దిగ్గజాలు సంస్థాగత పునర్నిర్మాణం, ఖర్చుల తగ్గింపు చర్యల లో భాగంగా ఉద్యోగులను తొలగించాయి.ఏఐ గురించి ముందే చెప్పిన బాబా వంగాభారీ తొలగింపులు, ఘా× సాఫ్ట్‌వేర్‌లు ఐటీ ప్రపంచాన్ని మార్చేస్తున్న ప్రస్తుత తరుణంలో దీనికి సంబంధించి ముందే జ్యోతిష్య అంచనాలను బాబా వంగా వెల్లడించారు అన్న విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'బాల్కన్స్ నాస్ట్రాడమస్'గా పేరు గడించిన బాబా వంగ, గ్రహాంతరవాసులతో మనుషులు కలిసే అనేక అంశాలతో సహా పలు భవిష్యవాణులను చెప్పి గుర్తింపు పొందారు.బాబా వంగా అంచనాలు నిజంఆమె చేసిన అనేక జ్యోతిష్య అంచనాలు ఇప్పటికే నిజం అయ్యాయి. అంధురాలైనప్పటికీ భవిష్యత్తును చూడటంలో ఆమె జ్ఞాన దృష్టి చాలా ప్రత్యేకమైనది. గతంలో, సెప్టెంబర్ 11 దాడులు, 2004 హిందూ మహాసముద్ర సునామీ వంటి ప్రధాన సంఘటనలు మాత్రమే కాదు ప్రపంచ యుద్ధాలకు సంబంధించి కూడా బాబా వంగా తన జ్యోతిష్య శాస్త్ర అంచనాలలో పేర్కొన్నారు.బాబా వంగా 1996లో కన్నుమూసినా, ఇప్పటికీ ఆమె చెప్పిన భవిష్య వాణీ అంచనాలు అనేకం నిజం అవుతూ వస్తున్నాయి. ఐటీ రంగానికి సంబంధించి, ఉద్యోగ కోతలకు సంబంధించిన ఆమె ఒక పాత అంచనా ఇటీవల వైరల్ అయ్యింది. ఆమె జోస్యం ప్రకారం, 2026లో ఘా× మానవ జీవితంపై కీలక ప్రభావం చూపుతుంది. ఇది మానవ నియంత్రణను మించిపోయే ప్రమాదం కూడా ఉందని పేర్కొన్నారు.బాబా వంగా హెచ్చరికలతో ఆందోళనఘా× సాంకేతికతలలో వేగవంతమైన పురోగతి, కృత్రిమ మేధస్సుతో ముడిపడిన నైతిక, భద్రతా సమస్యల ఆందోళనల మధ్య బాబా వంగా ఈ అంచనా ఆన్‌లైన్‌లో జోరుగా ప్రచారం అవుతుంది . భవిష్యత్తులో ఈ సాంకేతికతను దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని బాబా వంగా అంచనా వేసిన క్రమంలో ,ఘా× సిస్టమ్‌లను అభివృద్ధి చేసేటప్పుడు జాగ్రత్తగా చెప్తున్నారు.

# వరల్డ్ కప్ నుంచి ఆస్ట్రేలియా అవుట్!




ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు చేరుకునే ఆశలు సజీవంగా ఉండేవి. ఈరోజు ఐర్లాండ్ విజయంపై కంగారూలు ఆశలు పెట్టుకున్నారు. అయితే, వర్షం వారి ఆశలను పూర్తిగా దెబ్బతీసింది. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు జింబాబ్వే అద్భుతంగా రాణించింది. సికందర్ రజా నేతృత్వంలోని జట్టు ఆస్ట్రేలియాను ఓడించి షాక్ ఇచ్చింది. దీంతో ప్రపంచ కప్‌లో అతిపెద్ద ఓటమిని ఆసిస్ ఎదుర్కొంది. జింబాబ్వే చేతిలో ఓడిపోయిన తర్వాత, సోమవారం కంగారూలు శ్రీలంక చేతిలో కూడా ఓడిపోయారు. ఇప్పుడు, ఆస్ట్రేలియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జింబాబ్వే టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకోవడం ఇదే తొలిసారి. 2024లో ప్రపంచ కప్ ఫార్మాట్ మార్చిన తర్వాత, జింబాబ్వే గ్రూప్ దశను దాటడం ఇదే తొలిసారి. అయితే, టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వే గ్రూప్ దశను దాటి ముందుకు సాగడం ఇది రెండోసారి మాత్రమే. 2022లో వారు చివరి 12 స్థానాలకు చేరుకున్నారు, కానీ ఫార్మాట్ మార్పు తర్వాత వారికి ఇదే తొలి సూపర్ 8. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా ఒకే ఒక్క విజయం సాధించింది. జింబాబ్వే తమ రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. ఐర్లాండ్ జింబాబ్వేపై ఏదో ఒక విధంగా గెలవాలని ఆస్ట్రేలియా ఆశించింది. ఆస్ట్రేలియా సూపర్ 8 ఆశలను సజీవంగా ఉంచుతుంది భావించింది. అయితే, మ్యాచ్ డ్రాగా ముగియడంతో, జింబాబ్వే మొత్తం పాయింట్లు ఐదుకి చేరుకున్నాయి. ఆస్ట్రేలియా నాలుగు పాయింట్లతో మిగిలిపోయింది. ఫలితంగా, ప్రపంచ కప్2026లో ఆస్ట్రేలియా గ్రూప్ దశలోనే ఇంటిబాటపట్టింది. గతంలో, 2009 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా గ్రూప్ దశ దాటి ముందుకు సాగలేకపోయింది. జింబాబ్వే తొలిసారిగా ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకుంది. గతంలో, జింబాబ్వే ప్రపంచ కప్ 2022 లో సూపర్ 12 దశకు చేరుకుంది.

### వర్షం కారణంగా రద్దైన జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్

### సూపర్ 8కి అర్హత సాధించిన జింబాబ్వే

టీ0 ప్రపంచ కప్ 2026లో ఆస్ట్రేలియాకు వర్షం పెద్ద దెబ్బ కొట్టింది. కంటిన్యూగా వర్షం పడుతున్నందున జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్ టాస్ లేకుండానే రద్దయింది. దీంతో జింబాబ్వేకు రెండు పాయింట్స్ లభించాయి. ఈ పాయింట్లతో ఆ జట్టు సూపర్ 8కి అర్హత సాధించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ప్రపంచ కప్ 2026 నుంచి లీగ్ దశలోనే అవుట్ అయ్యింది. ౨20 ప్రపంచ కప్ 2009 తర్వాత ఆస్ట్రేలియా జట్టు లీగ్ దశలోనే టోర్నమెంట్ నుంచి వెళ్లిపోవడం ఇదే మొదటిసారి. జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్‌ను కీలకమైందిగా ఆస్ట్రేలియా భావించింది. కానీ వర్షం వారి ఆశలను అంచనాలు తలకిందులు చేసింది. పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. తెల్లవారుజాము నుంచి పల్లెకెలెలో కంటిన్యూగా వర్షం పడుతోంది. మ్యాచ్ సమయంలో కూడా కుండపోత వాన పడుతూ ఉంది. రెండున్నర గంటల పాటు వేచి ఉన్నా సరే పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో మ్యాచ్ రద్దు చేయాల్సి వచ్చింది. ఐర్లాండ్‌తో మ్యాచ్ జరిగి జింబాబ్వే ఓడిపోయి ఉంటే,




# స్మృతి మంధానకు మరో అవార్డు

టీమ్‌ఇండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. 2025 ఏడాదికి గానూ ప్రతిష్టాత్మక బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి సొంతం చేసుకున్నారు. గతేడాది (2025) టీమ్‌ఇండియా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ను రెండోసారి ఒమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలబెట్టినందుకు ఆమెకు ఈ అవార్డు దక్కింది. 2025లో జరిగిన ఐసీసీ ఒమెన్ వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియాకు స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ టోర్నీలో 434 పరుగులు సాధించి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టుకు వరుసగా రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని అందించారు. దీంతో తన నాయకత్వ పటిమను మరోసారి నిరూపించుకున్నారు. అయితే తీవ్రమైన పోటీని ఎదుర్కొని 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి మంధాన దక్కించుకున్నారు. టీమ్‌ఇండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ సంచలనం దివ్యా దేశ్‌ముఖ్, షూటర్ సురుచి సింగ్, అథ్లెట్ జ్యోతి యర్రాజీ ఈ అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే ఆఖరికి 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' ఆవార్డు స్మృతి మంధానాకే వరించింది. అయితే తనకు వచ్చిన అవార్డుపై మహిళా క్రికెటర్ స్మృతి మంధాన స్పందించింది. తనకు 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' ఆవార్డు ఇచ్చినందుకు బీబీసీకి ధన్యవాదాలు తెలిపింది. 2025 మహిళా క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన సంవత్సరమని పేర్కొంది. ముఖ్యంగా వరల్డ్ కప్ గెలవడంలో తన వంతు సహకారం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేసింది. బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డుల విజేతలను ప్రకటించింది. టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్, పారాలిపింక్ స్టార్ దీపా మాలిక్, లాంగ్ జంప్ ఐకాన్ అంజు బాబీ జార్జ్‌లతో కూడిన గ్రాండ్ జ్యూరీ ఈ అవార్డు విజేతలను ఎంపిక చేసింది. చెస్ గ్రాండ్ మాస్టర్ దివ్యా దేశ్‌ముఖ్ 2025 సంవత్సరానికి గానూ బీబీసీ 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును దక్కించుకున్నారు.



# టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీలు

టీ20 ప్రపంచ కప్ 2026లో తొలి సెంచరీ శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక చేశాడు. ఆస్ట్రేలియాతో సోమవారం రాత్రి జరిగిన మ్యాచ్ లో నిస్సాంక కేవలం 52 బంతుల్లోనే 100 పరుగులు చేసి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ బలమైన ఇన్నింగ్స్ లో 10 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ వల్ల శ్రీలంక 18 ఓవర్లలోనే 182 పరుగుల భారీ లక్ష్యాన్ని సాధించింది. నిస్సాంక ఇన్నింగ్స్ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీలలో ఒకటిగా నిలిచింది. ఇంతకు ముందు కూడా టీ20 ప్రపంచ కప్‌లో చాలా మంది బ్యాట్స్ మెన్ తుఫాను ఇన్నింగ్స్ ఆడుతూ సెంచరీలు సాధించి తమ జట్లకు విజయాలు అందించారు. అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రికార్డు వెస్టిండీస్ బ్యాట్స్ మన్ క్రిస్ గేల్ పేరిట ఉంది. అతనడు 2016 లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 47 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 48 బంతుల్లో 100 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు, 11 సిక్సర్లు ఉన్నాయి. 2007లో జరిగిన మొదటి క్రిస్ గేల్ దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో 50 బంతుల్లో సెంచరీ చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 117 పరుగులు చేసి ౨20 ప్రపంచ కప్ చరిత్రలో తొలి సెంచరీ సాధించిన బ్యాట్స్ మన్ గా నిలిచాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెక్కల్లమ్ 2012లో జరిగిన ౨20 ప్రపంచ కప్ లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచులో 51 బంతుల్లో సెంచరీ సాధించాడు.

# చేతికి కట్టు కట్టుకొని షమీ 8 వికెట్లు!



టీమిండియా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ పట్టు వీడటం లేదు. టీమిండియా మేనేజ్‌మెంట్ పట్టించు కోకున్నా.. గాయాలు వేధిస్తున్నా.. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్స్ నుంచి తొలగించినా ఈ బెంగాల్ పేసర్ వెనుకడుగు వేయడం లేదు. మెరుగైన ప్రదర్శన కనబరుస్తూ సెలెక్టర్లు, టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ప్రశ్నలు సంధిస్తున్నాడు. తనలో ఇంకా ఆడే సత్తా ఉందని ఆటతోనే బదులిస్తున్నాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ రంజీ ట్రోఫీ 2025-26లో భాగంగా జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన షమీ.. 8 వికెట్లతో సత్తా చాటాడు. చేతికి గాయమైనా.. కట్టు కట్టుకొని మరి ఈ మ్యాచ్ బరిలోకి దిగాడు. కోల్‌కతాలోని కల్యాణి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో షమీ కెరీర్ బెస్ట్ ప్రదర్శన కనబర్చాడు. 22.1 ఓవర్లు బౌలింగ్ చేసిన 35 ఏళ్ల షమీ 90 పరుగులు మాత్రమే ఇచ్చి 8 వికెట్లు తీసాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో షమీ 8 వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు 97 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షమీకి 7/79 అత్యుత్తమ రికార్డ్. 2012-13 రంజీ ట్రోఫీలో ఈ ఫీట్ సాధించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 7 ప్లస్ వికెట్లు తీయడం కూడా ఇదే రెండో సారి. మహమ్మద్ షమీ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల ఆధిక్యాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగాల్ 328 పరుగులకు ఆలౌటైంది. అనంతరం జమ్మూ కశ్మీర్ 302 పరుగులకు కుప్పకూలింది. షమీ ఒక్కడే 8 వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. అయితే బెంగాల్ రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా 99 పరుగులకే ఆలౌటైంది. దాంతో జమ్మూ కశ్మీర్ ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూ కశ్మీర్ 43/2తో నిలిచింది. ఆఖరి రోజు ఆటలో షమీ చెలరేగితేనే బెంగాల్ గెలవనుంది. దేశవాళీ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన షమీ.. ఈ సీజన్‌లో 21 మ్యాచ్‌ల్లో 67 వికెట్లు తీసాడు.

# సీఈఓ, మెంటార్, భాగస్వామిగా గంభీర్‌కు ఆఫర్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ నుంచి అనూహ్యమైన ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఒక నివేదిక ప్రకారం.. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం గంభీర్‌ను తమ జట్టుకు సీఈ ఓగా, మెంటార్‌గా, అలాగే భాగస్వామిగా నియమించుకోవాలని యోచిస్తోంది. ప్రస్తుతం భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గంభీర్, ఈ ఆఫర్ పట్ల సానుకూలంగా స్పందించే అవకాశం చాలా తక్కువ. 2008 ఐపీఎల్ ఛాంపియన్ అయిన రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యంలో త్వరలో కీలక మార్పులు జరగనుండగా, కొత్తగా చేరబోయే వాటాదారుల్లో ఒకరు గంభీర్‌కు ఫ్రాంచైజీలో 2 నుంచి 3 శాతం ఈక్విటీ వాటా ఇవ్వడానికి ముందుకొచ్చారు. కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల విజయాల్లో గంభీర్ పోషించిన కీలక పాత్రే ఈ భారీ ఆఫర్‌కు కారణమని తెలుస్తోంది. అయితే నిబంధనల రీత్యా ఇది సాధ్యపడకపోవచ్చు. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు కెప్టెన్‌గా రెండు సార్లు టైటిల్ అందించిన గంభీర్, మెంటార్‌గానూ మరో టైటిల్ గెలుచుకోవడంలో ప్రధాన భూమిక పోషించారు. లక్నో సూపర్ జెయింట్స్ తరపున రెండు సీజన్ల పాటు మెంటార్‌గా పనిచేసి, ఆ జట్టును ప్లేఆఫ్స్ వరకు తీసుకెళ్లారు. ఐపీఎ ల్‌లో ఆయనకు ఉన్న అపార అనుభవం, విజయాల రికార్డును దృష్టిలో ఉంచుకుని రాజస్థా న్ రాయల్స్ కొత్త యాజమాన్యం ఈ ప్రతిపాదన తెచ్చింది. వాటాతో పాటు అత్యున్నత పదవులు కట్టబెట్టేందుకు వారు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అయితే, గంభీర్ ఈ ఆఫర్‌ను స్వీకరించడానికి బీసీసీఐ నిబంధనలు అడ్డంకిగా మారాయి. లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం, భారత జాతీయ జట్టుతో ఒప్పందంలో ఉన్న ఏ వ్యక్తి కూడా ఐపీఎల్ ఫ్రాంచైజీలో పదవులు చేపట్ట కూడదు. ఇది 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్' (పరస్పర విరుద్ధ ప్రయోజనాలు) పరిధిలోకి వస్తుంది. ఒకవేళ గంభీర్ రాజస్థాన్ రాయల్స్ ఆఫర్‌కు అంగీకరిస్తే, తప్పనిసరిగా భారత ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అయితే, గం భీర్ ఈ ఆఫర్‌ను స్వీకరించడానికి బీసీసీఐ నిబంధనలు అడ్డంకిగా మారాయి. లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా సుప్రీంకోర్టు వెలువరిం చిన తీర్పు ప్రకారం, భారత జాతీయ జట్టుతో ఒప్పం దంలో ఉన్న ఏ వ్యక్తి కూడా ఐపీఎల్ ఫ్రాంచైజీలో పదవులు చేపట్టకూడదు. ఇది 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్' (పరస్పర విరుద్ధ ప్రయోజనాలు) పరిధిలోకి వస్తుంది. ఒకవేళ గంభీర్ రాజస్థాన్ రాయల్స్ ఆఫర్‌కు అంగీ కరిస్తే, తప్పనిసరిగా భారత ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.



# ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం విషమం..



పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ లెజెండ్ ఇమ్రాన్ ఖాన్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం కదిలి వచ్చింది. జైలులో ఉన్న ఆయనకు సరైన వైద్య చికిత్స అందించాలని కోరుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ దిగ్గజాలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు క్రికెట్ దిగ్గజాలంతా కలిసి ఓ ఉమ్మడి లేఖను విడుదల చేశారు. ముఖ్యంగా జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్ చూపు కోల్పోయారనే వార్తలు క్రికెట్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇమ్రాన్ ఖాన్‌కు సరైన వైద్య చికిత్స అందచేయాలని విజ్ఞప్తి చేసిన దిగ్గజ క్రికెటర్లలో భారత దిగ్గజాలు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్ కూడా ఉన్నారు. పాకిస్థాన్‌తో సరిహద్దు సమస్యలు ఉన్నప్పటికీ, ఇరు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. దిగ్గజ క్రికెటర్లు క్రీడా స్ఫూర్తి కనబర్చారు. 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్, లెజెండరీ ఓపెనర్ గవాస్కర్ ఇద్దరూ ఇమ్రాన్ ఖాన్ హక్కులను కాపాడాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 17న విడుదల చేసిన ఈ అధికారిక లేఖలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాజీ కెప్టెన్లు సంతకాలు చేశారు. ఇమ్రాన్ ఖాన్ చూపు దెబ్బతింటున్న నేపథ్యంలో.. 'ఆయన కోరుకున్న నిపుణులైన వైద్యులతో తక్షణమే మెరుగైన చికిత్స అందించాలి.

# కెనడా ఓపెనర్ యువరాజ్ సమ్రా అరుదైన రికార్డ్

భారత సంతతికి చెందిన కెనడా ఓపెనర్ యువరాజ్ సమ్రా అరుదైన రికార్డ్ సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా ఘనత సాధించాడు. చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రికార్డు సాధించాడు. కేవలం 58 బంతుల్లోనే యువరాజ్ సెంచరీ నమోదు చేశాడు. ఫలితంగా 19 సంవత్సరాల 141 రోజులు వయసులోనే టీ20 వరల్డ్ కప్‌లో సెంచరీ చేసిన బ్యాటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డ్ పాకిస్థాన్ బ్యాటర్ అహ్మద్ షెహజాద్ పేరిట ఉండేది. అతడు 22 సంవత్సరాల 127 రోజుల వయసులో టీ20 వరల్డ్‌కప్‌లో శతకం బాదాడు. యువరాజ్ సమ్రా 2006లో కెనడాలోని బ్రాంప్టన్‌లో జన్మించాడు. అతడి తండ్రి బల్జిత్ సింగ్ సమ్రా కొన్నేళ్ల క్రితం భారత్ నుంచి వెళ్లి కెనడాలో స్థిరపడ్డారు. అయితే, బల్జిత్‌కు క్రికెట్ అంటే ఇష్టం. కొన్ని స్థానిక లీగ్ గేమ్స్‌లో కూడా ఆడాడు.



# మలయాళంలో తొలి అడుగు


## సినిమాల్లోకి ఖుష్బూ కూతురు..



ఒకప్పటి స్టార్ హీరోయిన్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ కుమార్తె అవంతిక సుందర్ వెండితెర అరంగేట్రానికి సిద్ధమయ్యారు. ఆమె మలయాళ చిత్ర పరిశ్రమ ద్వారా హీరోయిన్‌గా పరిచయం కాబోతున్నారు. ఆమె నటిస్తున్న తొలి చిత్రానికి 'ఆరంభం' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఇటీవలే త్రిశూర్‌లోని చావక్కాడ్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సుమారు 35 ఏళ్ల క్రితం 1991లో ఖుష్బూ సైతం మోహన్ లాల్ సరసన 'అంకుల్ బన్' అనే మలయాళ చిత్రంతోనే ఆ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఇప్పుడు ఆమె కూతురు అవంతిక కూడా తల్లి బాటలోనే నడవడం విశేషం. ఈ కొత్త చిత్రంలో అవంతిక 'ఆరతి' అనే పాత్రలో కనిపించనున్నారు.సుజేష్ అన్నీ ఈపెన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని స్టూడియో బెల్లారూహ్ పతాకంపై నిర్మిస్తున్నారు. ఇందులో ఇంద్రన్స్, విజయరాఘవన్, అల్తాఫ్ సలీం, కళాభవన్ షాజోన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను మలయాళంతో పాటు తమిళంలోనూ విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.గోపీ సుందర్ సంగీతం, అజయ్ విన్సెంట్ ఛాయాగ్రహణం అందిస్తుండగా, రాజు సుందరం కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కున్నంకుళం, చావక్కాడ్ పరిసర ప్రాంతాల్లో వేగంగా జరుగుతోంది.

# ఢిల్లీ హైకోర్టులో ఇళయరాజాకు ఎదురుదెబ్బ



ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఇళయరాజా స్వరాలు దశాబ్దాలుగా సినీ ప్రపంచాన్ని, అభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి. ఆయన సొంత పాటలపై హక్కుల కోసం జరుగుతున్న చట్టపరమైన పోరు ఇప్పుడు కీలక మలుపు తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు తాజాగా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ఇళయరాజాకు ప్రతికూలంగా మారాయి.1976 నుంచి 2001 మధ్య కాలంలో ఇళయరాజా సంగీతం అందించిన 134 సినిమాల ఆడియో హక్కులు ప్రముఖ ఆడియో సంస్థ 'సరిగమ'కే చెందుతాయని కోర్టు స్పష్టం చేసింది. నాటి చిత్ర నిర్మాతలు ఈ హక్కులను శాశ్వతంగా సరిగమకు అమ్మేశారని, కాపీరైట్ చట్టం ప్రకారం ఇళయరాజాకు యాజమాన్య హక్కులు లేవని జస్టిస్ తుషార్ రావు గెడేలా తీర్పు ఇచ్చారు.ఈ వివాదం 'ఎప్ ఇనియా పొన్ నిలవే' వంటి ఆల్‌టైమ్ హిట్ సాంగ్‌తో మొదలైంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ఇళయరాజా అనుమతులు ఇవ్వగా సరిగమ సవాల్ చేసింది. "నిర్మాత వద్ద వేతనం తీసుకుని కంపోజ్ చేసిన పాటలపై హక్కులు నిర్మాతకే చెందుతాయి. ఈ క్రమంలో ఆ హక్కులు సరిగమకు బదిలీ అయ్యాయి" అని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పుపై అప్పీల్ చేసే అవకాశాన్ని ఇళయరాజాకు కోర్టు కల్పించింది.

# చిన్న సినిమాకు అదిరిపోయే కలెక్షన్లు



టాలీవుడ్‌లో కంటెంట్ ఆధారిత ప్రేమ కథలకు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. ఆ జాబితాలో తాజాగా చేరిన చిత్రం కపుల్ ఫ్రెండ్లీ. సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన ఈ హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లతో దూసుకెళ్తోంది. రిలీజైన మొదటి మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 5.42 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించడం ద్వారా ఈ సినిమా తన సత్తాను చాటుకుంది. ఒక చిన్న సినిమాకు రూ.5.42 కోట్ల గ్రాస్ అంటే చిన్న విషయమేమీ కాదు. ఈ మూవీలో సెన్సిటివ్ లవ్ స్టోరీని ఆధునిక సంబంధాల నేపథ్యంలో చూపించిన విధానం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా థియేటర్లకు రప్పించడంలో కపుల్ ఫ్రెండ్లీ విజయవంతమైంది. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్, నేచురల్ యాక్టింగ్, మ్యూజిక్..ఇవన్నీ సినిమాకు బలంగా నిలవగా, ఈ మూవీకి ఇండస్ట్రీలోకి పలువురు ప్రముఖులు సైతం ప్రశంసలు కురిపించడం విశేషం.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ లాంటి సెలబ్రిటీలు కపుల్ ఫ్రెండ్ టీమ్‌ను అభినందించడం ఈ మూవీకి మరింత బజ్ ను తీసుకొచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించగా, అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు.

# ఆరోగ్య సమస్యల వల్ల సినిమాలకు దూరమయ్యా

రంగుల ప్రపంచంలో బతికే చాలా మంది సినీ సెలబ్రిటీల జీవితాలు అందరూ అనుకున్నంత కలర్ ఫుల్ గా ఏమీ ఉండవు. చాలా మంది సెలబ్రిటీల జీవితాల్లో ఏదో ఒక వెలితి, విషాదం, అసంతృప్తి ఉంటాయి. చాలా మంది వీటిని బయటపెట్టుకోవడానికి ఇష్టపడరు. కొందరు మాత్రం తమ అనుభవాలను ధైర్యంగా పంచుకుంటారు. అలాంటి వారిలో రేఖ వేదవ్యాస్ ఒకరు. 2001లో విడుదలైన 'ఆనందం' సినిమాతో రేఖ ఒక ఊపు ఊపింది. తన క్యూట్ లుక్, నటనతో ఆమె ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా విజయంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. తెలుగుతో పాటు, కన్నడ, తమిళ భాషల్లో కూడా నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్నేళ్ల తర్వాత ఆమెకు వరుసగా పరాజయాలు ఎదురు కావడంతో ఆమె క్రమంగా కనుమరుగు అయింది. 2012 తర్వాత ఆమె టాలీవుడ్ లో కనిపించలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... తన జీవితంలో దాగి ఉన్న కష్టాలు, ఆరోగ్య సమస్యలు, పెళ్లి ఆలోచనలు... ఇవన్నీ చాలా ఓపెన్‌గా, భావోద్వేగంగా పంచుకుంది.

గత కొన్నేళ్లుగా శారీరకంగానూ, మానసికంగానూ చాలా కుంగిపోయానని, ఆరోగ్య సమస్యల వల్లే సినిమాలకు దూరమయ్యానని రేఖ ఆవేదన వ్యక్తం చేసింది. పెళ్లి విషయంలో మొదట్లో ఆసక్తి లేకపోయినా... తర్వాత మనసు మారి పెళ్లి చేసుకోవాలనుకున్నానని చెప్పింది. కానీ తన ఆరోగ్య పరిస్థితిని చూసి ఎవరూ ముందుకు రాకపోవడం బాధ కలిగించిందని భావోద్వేగంగా తెలిపింది. "తొందరపడి పెళ్లి చేసుకుని విడాకుల వరకు వెళ్లే బంధాల కంటే... ఆలస్యమైనా మంచి సంబంధం రావాలని ఆశిస్తున్నాను" అని చెప్పింది. ఇండస్ట్రీ ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని... ఎన్నో కష్టాలు



# సౌత్ నుంచి వచ్చానని తక్కువగా చూశారు

సౌత్ సినీ ఇండస్ట్రీలో పేరు ప్రతిష్టలు సంపాదించిన తర్వాత బాలీవుడ్ లోకి వెళ్లి అక్కడ కూడా సత్తా చాటాలని చాలా మంది నటీనటులు అనుకుంటూ ఉంటారు. కానీ ఒక ఇండస్ట్రీ నుంచి మరో ఇండస్ట్రీకి వెళ్లినప్పుడు ఎవరికైనా అక్కడి పరిస్థితులు, పని చేసే విధానం, వాతావరణం ఎప్పుడూ సులభంగా అనుకూలించవు. ఈ నేపథ్యంలోనే సౌత్ నుంచి నార్త్ కు వెళ్లిన వాళ్లు పలు ఇబ్బందులు పడుతుంటారు. బాలీవుడ్ లో ఎదుర్కొన్న పరిస్థితుల గురించి ఇప్పటికే పలువురు కామెంట్స్ చేయగా, తాజాగా రెజీనా కసాండ్రా హిందీ చిత్ర పరిశ్రమలో తనకు ఎదురైన అనుభవాల గురించి మాట్లాడి చర్చల్లో నిలిచారు. దశాబ్దానికి పైగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించిన రెజీనా, 2019లో ఏక్ లడకీ కో దేఖా తో ఐసా లగా అనే సినిమాతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టారు. బాలీవుడ్ లో తన ప్రయాణం తాను ఊహించినంత సులభంగా సాగలేదని, హిందీ భాషపై తాను పూర్తి పట్టు కలిగి ఉన్నా, మాట్లాడటంతో పాటూ హిందీ రాయగలిగినా, వేరే సినిమాల్లో ఇతర హీరోయిన్లలాగా తాను డబ్బింగ్ ఆర్టిస్టులను వినియోగించుకోకపోయినా, తన డబ్బింగ్ తానే స్వయంగా చెప్పుకున్నప్పటికీ, బాలీవుడ్ లో తాను పూర్తిగా కలిసిపోయాననే ఫీలింగ్ కలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సౌత్ నుంచి వచ్చిన నటిగా తనను కొందరు వేరేలా చూశారని, తన నేపథ్యాన్ని తక్కువ చేసి చూసిన సందర్భాలు కూడా ఎదురయ్యాయని రెజీనా తెలిపారు. కొందరి ప్రవర్తన, మాట్లాడే తీరు తనను అసౌకర్యానికి గురి చేసిందని, అవన్నీ తనను ఒక బయటి వ్యక్తిలా చూపించేవని, వేరే పరిశ్రమ నుంచి వచ్చానని భావించి కొందరు తనను దూరంగా పెట్టారని కూడా రెజీనా వ్యాఖ్యానించారు.

అయితే బాలీవుడ్ మొత్తం అలాంటిదే కాదని కూడా రెజీనా ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. అందరూ ఒకేలా ఉండరని, తనకు మద్దతుగా నిలుస్తూ, గౌరవించిన వాళ్లు కూడా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. కొత్త వాతావరణం, కొత్త పని విధనం, కొత్త వ్యక్తులతో కలిసి వర్క్ చేయడం మొదట్లో భయాన్ని, టెన్షన్ ను కలిగించిందని చెప్పిన రెజీనా, పని చేసిన ప్రతీ ఇండస్ట్రీలోనూ తాను సౌకర్యవంతమైన వాతావరణాన్ని సృష్టించుకోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. ఒకసారి ఒక రకమైన పాత్రలో కనిపిస్తే, అదే ఇమేజ్ పడిపోతుందని, ఇండస్ట్రీలో మహిళల విషయంలో ఇదెక్కువగా కనిపిస్తుందని, అందుకే కమర్షియల్ సినిమాలకే పరిమితమవకుండా, విభిన్న పాత్రలు చేయాలనే తపన తనలో ఎప్పుడూ ఉంటుందని ఆమె చెప్పారు. 16 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ను స్టార్ట్ చేసిన రెజీనా, ఇప్పుడు 35 ఏళ్ల వయసులో తన అనుభవాలతో ఎంతో నేర్చుకున్నట్టు చెప్తున్నారు. ఇండస్ట్రీలో ఉండటం అంత ఈజీ కాదని, తాను చాలా కూల్ పర్సన్ అయినప్పటికీ కొన్నిసార్లు మనసులోని అనుభవాలు మనపై ప్రభావం చూపుతాయని, నేర్చుకుంటూ, మర్చిపోతూ, మళ్లీ నేర్చుకుంటూ కెరీర్లో ముందుకెళ్తున్నానని రెజీనా చెప్పుకొచ్చారు. మొత్తానికి రెజీనా ఎన్ని సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమిస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ, టాలెంట్ కు లిమిట్స్ ఉండవని ప్రూవ్ చేస్తున్నారు.



# ఆ అనుభవం ఇప్పుడు పనికొచ్చింది



వరుస ప్రయోగాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సుహాస్ ఇప్పుడు పూర్తి స్థాయి వినోదాత్మక పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం హే బల్‌వంత్ ఫిబ్రవరి 20న విడుదలకు సిద్ధమవుతోంది. మొదట హే భగవాన్ పేరుతో ప్రారంభమైన ఈ సినిమాకి సెన్సార్ సూచనల మేరకు టైటిల్‌ను మార్చారు. భగవాన్ అనే పదానికి ధార్మిక అర్థం వచ్చే అవకాశం ఉందని భావించి, కథా కాన్సెప్ట్‌ను పరిగణనలోకి తీసుకుని హే భగవంత్ గా డిసైడ్ చేసినట్టు సుహాస్ తెలిపారు. చిత్ర ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న సుహాజ్ తాజాగా మీడియా ముందుకొచ్చి ఈ సినిమా గురించి, తన నెక్ట్స్ ప్రాజెక్టుల గురించి పలు విషయాలను వెల్లడించారు.గోపీ అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి. నరేంద్ర రెడ్డి నిర్మించారు. బన్నీ వాస్, వంశీ నందిపాటి కలిసి సమర్పిస్తున్న ఈ సినిమాలో శివానీ నగరం హీరోయిన్‌గా నటించగా, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. పూర్తి స్థాయి అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీ తన కెరీర్‌లోనే ఫాస్ట్ గా పూర్తైన సినిమా అని సుహాస్ వెల్లడించారు.

చిన్నప్పటి నుంచే బిజినెస్ చేయాలని కలలు కనే ఓ యువకుడి కథే ఈ సినిమా అని, తండ్రి వ్యాపారాన్ని టేకపే చేయడానికి ప్రయత్నించే సమయంలో ఎదురయ్యే సంఘటనలే కథకు మూలంగా ఉంటాయని, ఎంటర్టైన్మెంట్ తో పాటు ఎమోషన్స్ కు కూడా చోటు ఇచ్చిన ఈ కథ తనను వెంటనే ఆకట్టుకుందని సుహాస్ అన్నారు. సినిమా తాము ఊహించిన దానికంటే వంద రెట్లు బాగా వచ్చిందని, ఈ సినిమా తనకు సక్సెస్ ను అందిస్తుందని నమ్ముతున్నట్టు సుహాస్ చెప్పారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com